దసరా శుభాకాంక్షలు

# ప్రభాత సమాచారం

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

https: epaper.prabhatha samacharam.com

గురువారం

2 అక్టోబర్ 2025

12 పేజీలు









# అమ్మవు నీవే.. అఖిల జగాలకు


- ఊరూవాడ పండుగ సందడి
- ప్రత్యేకంగా వేడుకలు జరుపుకునేందుకు ఏర్పాట్లు
- మద్యం, మాంసాహారానికి దూరం
- శమీపూజకు సన్నద్ధం
- రావణ వధకు ఏర్పాట్లు
- ఉమ్మడి జిల్లాలో నేడు దసరా ఉత్సవాలు
- సరస్వతీ దేవి అవతారంలో అమ్మవారి దర్శనం




జగన్మాత దుర్గాదేవి మహిషాసురమర్దినిగా పూజలందుకున్న వేళ. అర్జునుడు జమ్మి చెట్టు మీద నుంచి ఆయుధాలు తీసిన రోజు... శరన్న వరాత్రుల్లో అమ్మవారు రాజరాజేశ్వరి అలంకారంతో భక్తులను అలరించే ఘడియ. లక్ష్మీ పూజ, సరస్వతీ పూజ, ఆయుధ పూజ, శమీపూజ.. ఇలా అన్నీ శుభాలే... మది నిండా సంతోషాలతో దసరా సరదాలతో తెలుగింటి 'నవదుర్గల' ఆశీస్సులతో విజయీభవ.. విజయదశమి.. చెడుపై విజయం సాధించినందుకు చిన్నంగా నిర్వహించుకుంటాం. ఈ సందర్భంగా తొమ్మిది రోజుల పాటు అమ్మవారికి నవరాత్రి ఉత్సవాలు జరుపుకుంటాం. రోజుకో ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తారు. ఒక్కో ప్రాంతంలో ఒక్కో విధంగా తమ సంప్రదాయరీతిలో ఉత్సవాలు నిర్వహిస్తారు. ఇప్పటికే దసరా సందడితో ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరుస్తోంది. ఈ ఏడాది కూడా ఘనంగా ఆనందోత్సహాల మధ్య జరుపుకునేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకున్నారు.





## సీఎంను కలిసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు

సీఎం రేవంత్ రెడ్డిని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బుధవారం హైదరాబాద్‌లో కలసి వినతి పత్రం అందజేశారు. కుమ్రం భీం వర్ధంతి ఈ నెల 7న కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని కెరమెరి మండలం జోడేఘాట్ గ్రామంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సీఎంకు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ వివరించారు. ఆదివాసీ గిరిజన సంక్షేమం కోసం కుమ్రంభీం చేసిన పోరాటం చరిత్రాత్మకమన్నారు. అలాంటి మహనీయుని పోరాట పటిమ ఆదర్శమని ఎమ్మెల్యే అన్నారు. వర్ధంతి సమావేశాల కోసం షెడ్ నిర్మాణం, జాతీయ రహదారిపై 6 కిమీల రోడ్డు అనుమతుల కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశాలు ఇచ్చినట్టు ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ తెలిపారు.




### నిమజ్జన ఉత్సవాలకు
## పటిష్ట బందోబస్తు
ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్




### నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి
## లక్ష్యాలను చేరుకోవాలి
2.25లక్షల టన్నుల ఉత్పత్తి చేయాలి

వీడియోకాన్ఫరెన్సులో జీఎంలతో

సింగరేణి సీఎండీ బలరామ్ నాయక్

# రండి మాట్లాడుకుందాం..!






- పల్లె పెద్దలకు ప్రముఖుల గాలం
- మద్దతు ఇవ్వాలంటూ మాలిష్
- కుల పెద్దలతో అశావహుల మాటమంతీ
- ఊపందుకున్న 'పంచాయతీ' విందులు..
- వ్యూహ ప్రతివ్యూహాలు అక్కడే..
- ఆర్థికపరమైన అంశాలపై ఎత్తుగడలు
- సామాజికవర్గాల వారీగా పైఎత్తులకు సిద్ధం
- పండుగే అసలైన వేదిక.. ప్రత్యేక ఏర్పాట్లు

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

'రండి మాట్లాడుకుందాం ఇక సమయంలేదు. ఇప్పటికిప్పుడే అన్నీ మాట్లాడుకుంటే తప్ప సవ్యంగా ఒడ్డెక్కలేం. చేతిలో సరుకు తక్కువగానే ఉంది. ఏది కావాలో, ఏది వద్దో మీసాయమూ కావాల్సిందే. పండుగ పూట కాబట్టి మనం ఎక్కడ కూర్చుని మాట్లాడుకున్నా ఎవరికీ అనుమానమే రాదు'. 'పండుగకు అందరూ రండి.. మన టీమ్‌ను కూడా తీసుకురండి. అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. చెరువు గట్టో, గెస్ట్‌హౌస్ కానేకాదు. ఈ రెండు రోజులు ఓ ఇంట్లోనే మీ బస. అన్నీ అక్కడే. సీరియస్‌గా మాట్లాడుకోవాల్సినవి ఉన్నాయి.. పార్టీపరంగా కొన్ని అనుమానాలు తీర్చుకోవాల్సి ఉంది. అన్నిటికంటే మించి ఈసారికి మీరు సర్దుబాటు చేయాల్సిందే. మనస్సు విప్పి మాట్లాడుకుందాం'. 'జెండాలకేం పని. ఎన్నికలు వచ్చాయంటే అందరూ చుట్టాలే. పార్టీపరంగా అవసరమేలేదు. మనం మిత్రులుం కాబట్టి ఒకరినొకళ్లు చూసుకుని మాటామంతీ పంచుకోవాలి. ఇప్పుడున్న పరిస్థితులన్నీ అడ్డగోలుగా ఉన్నాయి. రాజకీయమంటే అందరికీ డబ్బే కావాలి. బంధువులైతే ఎప్పుడో చేతులెత్తేశారు. ఇక స్నేహితులుగా మీలాంటి వాళ్ళ మీదే ఆశలు'. అంటూ స్థానిక, పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రముఖులు పల్లె పెద్దలకు గాలం వేసే ప్లాన్లు చేస్తున్నారు.





## ఎన్నికల ప్రవర్తన నియమావళి
# కచ్చితంగా పాటించాలి

■ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)** 2వ సాధారణ పంచాయతీ ఎన్నికలలో రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఖచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్‌లో బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్‌తో కలిసి అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రవర్తన నియమావళి తూ.చ. తప్పకుండా అమలు చేయాలని తెలిపారు. సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని 16 జెడ్‌పిటిసి, 129 ఎంపిటిసి స్థానాలకు 2 విడతలలో, 306 సర్పంచ్, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు 3 విడతలలో ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల నిర్వహణ కొరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, నోడల్ అధికారులు, రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎన్నికల సంబంధిత శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. మండల స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు కొరకు మండల తహసిల్దార్లను నోడల్ అధికారులుగా నియమించడం జరిగిందని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారుల ఆధ్వర్యంలో మండల స్థాయిలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి నామినేషన్లు, ఫిర్యాదులు, సందేహాల సంబంధిత అర్జీలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ మొదలైనప్పటి నుండి ఓట్లు లెక్కింపు పూర్తి జరిగి ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉంటుందని, ప్రతి ఒక్కరూ నియమావళికి లోబడి ఉండాలని తెలిపారు. సభలు, సమావేశాల నిర్వహణ కొరకు ఆయా మండల తహసిల్దార్ నుండి తప్పనిసరిగా అనుమతి పొందాలని, ఇందు కొరకు 48 గంటల ముందుగా దరఖాస్తు చేసుకోవాలని, సంబంధిత వివరాలను ఖర్చుల పర్యవేక్షణ బృందానికి అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రచార కార్యక్రమంలో భాగంగా ప్రతి అంశాన్ని లెక్కించడం జరుగుతుందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఖర్చులను నిర్దేశిత పరిమితికి మించకుండా చూసుకోవాలని తెలిపారు. స్వతంత్ర అభ్యర్థులకు అందుబాటులో ఉన్న ఎన్నికల గుర్తులను అందించాలని అధికారులను ఆదేశించారు. ప్రచారానికి సంబంధించి రాజకీయ పార్టీలు, అభ్యర్థులు నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, అనుమతి పొందిన బహిరంగ సమావేశాలు, రోడ్డు షోల వద్ద లౌడ్ స్పీకర్లను ఉదయం 6 నుండి రాత్రి 10 గంటల మధ్య మాత్రమే ఉపయోగించాలని, ఎన్నికల నిబంధనలను ఉల్లంఘించిన ట్లయితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు జిల్లాలో ఎన్నికలు సజావుగా జరిగేందుకు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, సంబంధిత అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.



## మహిషాసుర
# మర్ధినిగా దుర్గామాత

**లక్షెట్టిపేట, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)** మున్సిపాలిటీలో పరిధిలోని ఇటిక్యాలలో ప్రసన్న లక్ష్మీ నరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో దుర్గామాత అమ్మవారు ఇవాళ మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిచ్చారు. బుధవారం మహా చండీయాగం నిర్వహించారు. అనంతరం ప్రజలందరూ అమ్మవారి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజల శ్రేయస్సు కోసమే ప్రతి సంవత్సరం తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్దలతో పూజిస్తున్నట్టు నిర్వాహకులు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వహకులు శ్రీధరాచార్యులు, రామానంద స్వామి చార్యులు భవాని దీక్ష పరులు కాంతయ్య, కిష్టయ్య, రత్నాకర్, నర్సయ్య, కుమారస్వామి, గోపాల్, సురేష్, భాస్కర్ పాల్గొన్నారు.

## దుర్గామాత మండపాలను
# దర్శించుకున్న కలెక్టర్

**గుడిహత్నూర్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)** గుడిహత్నూర్ మండలంలోని కొల్హారి గ్రామంలో నవరాత్రుల సందర్భంగా దుర్గ భవాని మాత మండపాలను ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారికి మనం సేవ చేస్తే.. అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా తమకు ఉంటాయని తెలిపారు. అమ్మవారి కృప కటాక్షాలతో ప్రజలు అంతా సుఖ, సంతోషాలతో ఉండాలని.. ఆనందమైన జీవనాన్ని గడపాలని కోరారు. విజయదశమి పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు.



# నిమజ్జన ఉత్సవాలకు పటిష్ట బందోబస్తు






■ 200 మంది పోలీసులతో బందో బస్తు
■ పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి
■ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)** దుర్గా శరన్నవరాత్రి నిమజ్జన ఉత్సవాల సందర్భంగా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశామని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. వన్ టౌన్, టూ టౌన్, మావల పోలీస్ స్టేషన్‌ల పరిధిలో సుమారు 80 దుర్గాదేవి నిమజ్జన కార్యక్రమాలు జరగనున్నాయన్నారు. 200 మంది పోలీసు సిబ్బందితో విభజించి, సీఐ స్థాయి అధికారి పర్యవేక్షణలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. జిల్లా ప్రజలందరికీ, పోలీసు సిబ్బందికి దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ, దసరా ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో శాంతిభద్రతలకు భంగం కలగకుండా భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని సూచించారు. దుర్గా నవరాత్రి నిమర్జన ఉత్సవాలలో పటిష్టమైన పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆదిలాబాద్ వన్ టౌన్, టూ టౌన్, మావల పోలీస్ స్టేషన్‌ల పరిధిలో దాదాపు 80 దుర్గా దేవి నిమజ్జన కార్యక్రమాలు జరగనున్నట్లు, 200మంది సిబ్బందితో జిల్లా పోలీస్ యంత్రాంగం 9 సెక్టార్లు, నాలుగు క్లస్టర్ విభజించి సిఐ స్థాయి అధికారి పర్యవేక్షణలో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 30 మంది మహిళా పోలీసు సిబ్బందిచే, పటిష్టమైన షీ టీం బృందంతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అత్యవసర సమయంలో డయల్ 100 ద్వారా పోలీసు సహాయాన్ని పొందవచ్చన్నారు. నవరాత్రి నిమర్జనం ఉత్సవాలలో డీజేలకు అనుమతి లేదన్నారు. కార్యక్రమంలో డీఎస్పీ జీవన్ రెడ్డి, శ్రీనివాస్, పట్టణ సిఐలు సునీల్ కుమార్, నాగరాజు, ఫణిదర్, ప్రేమ్ కుమార్, ప్రణయ్, స్వామి, అంజమ్మ, పద్మ పాల్గొన్నారు.

# మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్




**ఆదిలాబాద్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)** గ్రామ పంచాయతీ రెండవ సాధారణ ఎన్నికలు - 2025 సందర్భంగా జిల్లా మీడియా సెంటర్ ప్రారంభం గ్రామ పంచాయతీలు, రెండవ సాధారణ ఎన్నికల సందర్భంగా బుధవారం జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన జిల్లా మీడియా సెంటర్, ఎంసీఎంసిను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు శ్యామలాదేవి, రాజేశ్వర్, డీపీఆర్‌వో తిరుమల పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, సమర్ధవంతంగా నిర్వహించడంలో మీడియా కీలకపాత్ర పోషించనుందన్నారు. గ్రామ పంచాయతీలు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ రెండవ సాధారణ ఎన్నికల నేపథ్యంలో, మీడియాలో ప్రచురితమయ్యే సమాచారం న్యాయపరంగా, నియమ నిబంధనలకు లోబడి ఉండాలని ఎన్నికల సమయంలో 'పెయిడ్ న్యూస్'పై ఎన్నికల సంఘం ప్రత్యేక నిఘా ఉంచిందన్నారు. పెయిడ్ న్యూస్‌ను గుర్తించేందుకు జిల్లా స్థాయి మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేయబడిందని తెలిపారు. మీడియాలో కల్పితాలను ప్రచురించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రచార మాధ్యమాలు తగిన నైతికత ఎన్నికల ప్రవర్తన నియమావళిని పాటించాలన్నారు. ఒకవేళ అభ్యర్థులు లేదా రాజకీయ పార్టీలు మీడియా ద్వారా చెల్లింపు ఆధారంగా ప్రచారం చేయించినట్లుగా గుర్తిస్తే, ఆ ఖర్చు ఆయా అభ్యర్థుల ఎన్నికల ఖర్చు లెక్కల్లో చేర్చబడుతుందని, తప్పుడు సమాచారం ఇస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలించిన



**బోథ్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)** మండలంలోని కౌట గ్రామంలో ఉన్న పోలింగ్ కేంద్రాలను, గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని బుధవారం ఎంపీడీవో రమేష్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామపంచాయతీ, మండల ప్రజా పరిషత్, జిల్లా ప్రజా పరిషత్ ఎన్నికలు వెంట వెంటనే నిర్వహిస్తుండడం వల్ల ఆయా కేంద్రాల్లో అవసరమైన ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శి షకీల్ అహమ్మద్‌కు సూచించామని అన్నారు. పంచాయతీ కార్యదర్శి, అధికారులున్నారు.

# స్వయంభుగా వెలసిన గణనాథుడు

**ఆదిలాబాద్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లాలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అద్భుత ఘటన చోటుచేసుకుంది. న్యూ హౌసింగ్ బోర్డ్ కాలనీలో దుర్గామాత మండపం వద్ద స్వయంభూగా వినాయకుడి విగ్ర హం వెలిసింది. బుధవారం దుర్గా దేవి మండపం వద్ద ఆదిలాబాద్ మున్సిపల్ కమిషనర్ రాజు తో పాటు కాలనీవాసులు మొక్కలు నాటేందుకు గుంతలు తవ్వుతుండగా ఒక్కసారిగా వినాయకుని విగ్రహం బయటపడింది. దీంతో కమిషనర్‌తో పాటు కాలనీవాసులు వినాయ కుని విగ్రహాన్ని అక్కడే ప్రతిష్టించి, ప్రత్యేక పూజలు చేశారు. దుర్గమ్మ మండపం వద్ద వినాయ కుని విగ్రహం బైటపడటం అంత దైవ సంకల్పమని కాలనీవాసులు పేర్కొన్నారు.





## ఆస్పత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన
# వైద్య సేవలు అందించాలి

**భీమారంత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

**భీమారం, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**

వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ప్రజా సంక్షేమం కోసం పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని భీమారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వార్డులు, రిజిస్టర్లు, మందుల నిల్వలు, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ప్రభుత్వం అన్ని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అన్ని సదుపాయాలు కల్పించి మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నియంత్రించే విధంగా పాటించవలసిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటిస్తూ ఎల్లవేళలా అందుబాటులో ఉండి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. విద్యారంగ అభివృద్ధి దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, అన్ని ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, ప్రహరీ గోడ ఇతర సదుపాయాలను కల్పించి నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. అదనపు గదుల నిర్మాణ పనులను వేగవంతం



చేసి త్వరగా పూర్తి పూర్తిచేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## బెజ్జూర్ రంగనాయక ఆలయంలో
# తులసి వన మహోత్సవం

**బెజ్జూర్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూరు మండల కేంద్రంలోని శ్రీ రంగనాయక ఆలయంలో బెజ్జూరు రంగనాయక ఆలయ కమిటీ బుధవారం ఆధ్వర్యంలో తులసి వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా 108 తులసి మొక్కలను తహసీల్దార్ రామ్మోహన్ రావు రంగ నాయక ఆలయ ప్రాంగణంలో నాటారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రామ్మోహన్ మాట్లాడారు. మొక్కలు నాటడంతో పాటు సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. రంగనాయక ఆలయంలో తులసి మొక్కలు నాటడం ఆనందంగా ఉందన్నారు. ఆలయ ప్రాంగణంలో లక్ష్మీదేవిని నాటినట్టు తెలిపారు. అనంతరం ఆలయంలోని మూల విరాట్ శ్రీరంగనాథ స్వామి ఆలయానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బెజ్జూర్ ఆలయ కమిటీ అధ్యక్షులు తంగడపల్లి మహేష్, రెవెన్యూ ఇన్ స్పెక్టర్ గోపాల్, బెజ్జూరు మాజీ సర్పంచ్ జగ్గా గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాచ కొండ శ్రీవర్ధన్, గ్రామస్తులు పెద్దల శంకర్, ఏలేశ్వరం శ్రీకాంత్, రంగయ్య, శ్రీరామ మోహన్, భాస్కర్, చంద్రశేఖర్, పెంటయ్య, ప్రశాంత్, కిరణ్ పాల్గొన్నారు.

# ఎన్నికల నిర్వహణలో భాగంగా హెల్ప్ లైన్ ఏర్పాటు

## జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**

2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో జెడ్‌పిటిసి, ఎంపిటిసి, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నిర్వహించనున్న ఎన్నికల దృష్ట్యా నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్ ఇతర ఎన్నికల సంబంధించి సమాచారం, ఫిర్యాదులు, ఇతర దరఖాస్తుల కొరకు హెల్ప్ లైన్ నం.08736- 250501 ఏర్పాటు చేయడం జరిగిందని తెలి



పారు. ఎన్నికల సందర్భంగా ప్రవర్తన నియమావళి అమలులో ఉందని, నిబంధనల ఉల్లంఘనకు సంబంధించి హెల్ప్ లైన్ నెంబర్‌లో సమాచారం అందించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని, ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని తెలిపారు.

# పసికందు కుటుంబానికి ఆర్థిక సాయం

**నార్నూర్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**



ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండల కేంద్రానికి చెందిన పసికందు బాలుడి తల్లి దుర్వా సెకుబాయి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారికి ఆరు నెలల పసి బాలుడు ఉన్నాడు. పసికందును ఆదుకోవడానికి ఆంజనేయ యూత్ సభ్యులు దాతల సహాయం కోరడంతో అభిమాన్యు అడ్మిన్ మెస్రం శేఖర్ బాబు స్పందించారు. పసికందును ఆదుకోవాలని ఆయన విరాళాలు సేకరించారు. బుధవారం గాదిగూడ మండల కేంద్రంలో పసికందు తండ్రికి గులాబ్‌కు గోండ్వాన పంచాయతీ రాయి సెంటర్ సార్ మేడి జూగన్నాక్ భీం రావ్ చేతులు మీదుగా రూ. 21 వేలను అందజేశారు. కార్యక్రమంలో ఆత్రం మనోహర్ పటేల్, ఝురి రాయి సెంటర్ గిత్తేదార్ కోడప జాకు, మాజీ సర్పంచ్ మెస్రం జైవంత్ రావ్, ఉపాధ్యాయులు లింగు, రామారావు, తుకారామ్, కేశవ్, అజయ్, భీంరావ్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## నిష్పక్షపాతంగా ఎన్నికల సిబ్బంది
# విధులు నిర్వహించాలి

## నిర్మల్ కలెక్టరేట్‌లో ఎన్నికల సిబ్బంది శిక్షణ



**నిర్మల్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో జరగబోయే జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు మెంబర్ల వంటి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించి అధికారులకు శిక్షణా కార్యక్రమం బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా శిక్షకులు మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో పారదర్శకత, నిష్పక్షపాత ధోరణి అత్యంత ముఖ్యమని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రక్రియలో ఆర్వోలకు, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి బృందాలకు తగిన విధులు, బాధ్యతలు ఎలా నిర్వహించాలి అనే అంశంపై విపులంగా అవగాహన కల్పించారు. పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, పోలింగ్ రోజు నిబంధనలు, ఎలక్షన్ మెటీరియల్ వినియోగం, ఎటువంటి లోపాలు లేకుండా విధులు నిర్వర్తించాలన్న విషయాలు అధికారులకు వివరించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల సమయంలో నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని కూడా సూచించారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలపర్చడంలో ప్రతి అధికారికి పాత్ర ఎంతో కీలకమని గుర్తుచేశారు. శిక్షణ కార్యక్రమంలో జెడ్పీ సీఈవో గోవింద్, డిపిఓ శ్రీనివాస్, డీఈవో భోజన్న, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఏరియా వర్క్ షాప్‌లో ఆయుధ పూజ

**మందమర్రి, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**

దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని దసరా పండుగ సందర్భంగా సింగరేణి ఆధ్వర్యంలో ఏరియా వర్క్ షాప్‌లో బుధవారం వాహనాలకు, పనిముట్లకు ఆయుధ పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ, సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణలు ముఖ్య అతిధులుగా హాజరై, ముందుగా వర్క్ షాప్ లోని మైసమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం వర్క్ షాప్ లోని వాహనాలకు, పనిముట్లకు ఆయుధ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ, వర్క్ షాప్ లోని అధికారులు, సూపర్వైజర్లు, కార్మికులు, ఎలక్ట్రీషన్లు, ఫిట్టర్లు, కార్మికులు రక్షణతో కూడిన పనిని చేయాలని సూచించారు. బొగ్గు ఉత్పత్తికి అనుసంధానంగా పనిచేస్తూ, అన్ని విభాగాల కార్మికులు సరైన సమయానికి అన్ని ఎరక్షన్స్ చేసి. ఉత్పత్తికి సహకరించాలని కోరారు. ఈ



కార్యక్రమంలో వర్క్ షాప్ డివైజిఎం ధూప్ సింగ్, ఏఐటియుసి నాయకులు భీమనాథుని సుదర్శన్, వర్క్ షాప్ అధికారులు, ఇంజనీర్లు సదానందం, నరేష్, శ్రీనివాస్, సత్య గౌడ్, ఏఐటియుసి నాయకులు పెద్దపల్లి బానయ్య, ముల్కలపల్లి వెంకటేశ్వర్లు, సిహెచ్చి శర్మ, పారిపల్లి రాజేశం, వెంకటేశం, వర్క్ షాప్ సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి
# లక్ష్యాలను చేరుకోవాలి

**2.25లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలి**
**ఏరియా జీఎంలతో సింగరేణి సీఎండీ**
**ఎన్.బలరామ్ నాయక్ వీడియోకాన్ఫరెన్స్..**



**బెల్లంపల్లి, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
సింగరేణి సంస్థ ఈ ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను చేరుకోవడానికి రోజుకు 2.25 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, రవాణా చేయాలని, రోజుకు 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ ను తొలగించాలన్నారు. సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ ఆదేశించారు. బుధవారం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన కార్యాలయం నుంచి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా ఆయన అన్ని ఏరియాల జీఎంలతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. గత మూడు నెలలుగా కురిసిన భారీ వర్షాల వల్ల ఈ ఆర్థిక సంవత్సరంలో మొదటి ఆరు నెలల కాలంలో 91 శాతం ఉత్పత్తి లక్ష్యాలను, 93 శాతం రవాణా లక్ష్యాలను మాత్రమే సాధించామని, మిగిలిన ఆరు నెలల్లో ఉత్పత్తిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వర్షాల వల్ల కలిగిన నష్టాలను భర్తీ చేసుకోవడానికి వీలుగా ఇకపై ఉత్పత్తి లక్ష్యాలను పెంచినట్లు వెల్లడించారు. అలాగే గత రెండు నెలల కాలంలో సింగరేణి సంస్థ మనుగడకు, ఉజ్వల భవిష్యత్తుకు దోహదపడే పలు కీలక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. ముఖ్యంగా కీలక ఖనిజాల అన్వేషణ రంగంలోనూ కంపెనీ అడుగు పెట్టిందని గుర్తుచేశారు. బొగ్గు బ్లాక్స్, ఇతర ఖనిజాల వేలంలోనూ పాల్గొనేందుకు ప్రభుత్వం నుంచి అనుమతి లభించిందని పేర్కొన్నారు. అదే సమయంలో సింగరేణి అంతర్జాతీయ కార్యాలయం నిర్మాణం కోసం ఫ్యూచర్ సిటీలో 10 ఎకరాల స్థలాన్ని కేటాయించడం పై ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. సింగరేణి బహుముఖ విస్తరణకు వెళ్తున్న నేపథ్యంలో ఉద్యోగులందరికీ కంపెనీ ఆర్థిక స్థితిగతులు, విస్తరణ ప్రణాళికలపై పూర్తి అవగాహన ఉండాలన్నారు. ప్రతీ ఒక్క ఉద్యోగిలోనూ పని సంస్కృతిని మరింత మెరుగుపరిచేందుకు ప్రతీ ఒక్కరూ ప్రయత్నించాలని, కంపెనీ మనుగడ కోసం ప్రతీ ఉద్యోగి ప్రతీ షిఫ్ట్ లో 8 గంటలు పనిచేయాలన్నారు. సింగరేణి అంతర్జాతీయ స్థాయిలో రాణించడానికి వీలుగా మానవ వనరుల సమర్థ వినియోగం అత్యవసరం అన్నారు. రక్షణతో కూడిన నాణ్యమైన బొగ్గును ఉత్పత్తి చేయాలని స్పష్టం చేశారు. ఉత్పత్తి, ఉత్పాదకత పెంచినప్పుడే బొగ్గు రంగంలో మన మనుగడ ఉంటుందని స్పష్టం చేశారు. ఇకపై ఏరియాల వారీగానూ అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమావేశంలో డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, గౌతమ్ పొట్రు, తిరుమల రావు, హైదరాబాద్ నుంచి ఈడీ కోల్ మూవ్మెంట్ బి.వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్) టి.శ్రీనివాస్ పాల్గొనగా.. అన్ని ఏరియాల జీఎంలు, కార్పోరేట్ జీఎంలు హాజరయ్యారు.



మహిషాసుర మర్దిని
## అలంకరణలో అమ్మవారు

**రెబ్బెన, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం ఇందిరానగర్ గ్రామంలో స్వయంభు శ్రీ మహంకాళీ దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. పదో రోజు అమ్మవారు శ్రీ మహిషాసుర మర్దిని అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించడానికి చుట్టుపక్కల నుంచే కాకుండా పక్క జిల్లాల నుంచి భక్తులు వచ్చి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు దేవర వినోద్ స్వామి, ఆలయ ఆస్థాన అర్చకులు పూసాల మహేష్ శాస్త్రి ఆధ్వర్యంలో మహా చండీయాగం నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు మోడెమ్ తిరుపతి గౌడ్, సుకన్య దంపతులు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు. గురువారం విజయ దశమి దసరా పండగ పురస్కరించుకొని సాయంత్రం అమ్మవారి పల్లకి సేవ ఊరేగింపు ఉంటుందని అర్చకులు తెలిపారు.

## కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్.. టూల్ ఫ్రీ నెం. 18004251939 ఏర్పాటు

**ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా కలెక్టరేట్‌లో టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాజర్షి షా తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో జెడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నిర్వహించనున్న ఎన్నికల దృష్ట్యా నామినేషన్లు, పరిశీలన, ఉపసంహరణ, అభ్యర్థుల తుది జాబితా, పోలింగ్ కేంద్రాలు, పోలింగ్, పోస్టల్ బ్యాలెట్, ఇతర సమాచారం, సందేహాలకు కంట్రోల్ రూమ్ టూల్ ఫ్రీ నం. 18004251939 కాల్ చేయవచ్చని తెలిపారు.

## ఉగ్యాలు పొందిన యువకులకు సన్మానం

**జన్నారం, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలో మహేంద్ర కులం నుండి ఒకరు డిఎస్పి మరో ఇద్దరు ఎంబిబిఎస్ సీట్లు సాధించి ఔరా అనిపించారు ఈ మూడు కుటుంబాలు నిరుపేద కుటుంబాలు రెక్కడితే గాని డొక్కాడని కుటుంబాలు తాము పడ్డకష్టం తమ పిల్లలకు రాకూడదని ఒకపూట తిని తినకుండా పిల్లలను ఉన్న తచదువులు చదివించారు. తల్లిదండ్రుల యొక్క నమ్మకాన్ని వమ్ము చేయకుండా పట్టుదలతో ప్రయత్నిస్తే ఏదైనా సాధించవచ్చని నిరూపించారు తమ పిల్లలు ప్రయోజకులైనందుకు తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి ఇటీవల వెలువడిన గ్రూప్-1 ఫలితాలలో సెలెక్టయి డిఎస్పిగా ఉద్యోగం సాధించిన నగురు అనిల్ కుమార్, మరియు నీట్ పరీక్ష లో మంచి ర్యాంకు సాధించి మేనేజ్మెంట్ కోటాలో ఎంబిబిఎస్ సీటు సాధించిన మామిడిపల్లి హేమంత్ రాజ్, సులువ అభినయలను మహేంద్ర సంఘ భవనంలో సన్మానించారు. కార్యక్రమంలో మహేంద్ర సంఘం మండల అధ్యక్షులు నర్సింగరావు, నర్సయ్య, రాజన్న, మల్లయ్య ఒడిపెల్లి రామన్న, సుధీర్ సంద కృష్ణ ఫర్ల శంకర్ మదిరె సతీష్ పలువురు మహేంద్ర సంఘ సభ్యులు పాల్గొన్నారు.





దుర్గామాత మండపాలను
## సందర్శించిన బోరంచు

**ఆదిలాబాద్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
దేవీ నవరాత్రుల సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వివిధ కాలనీలో ప్రతిష్టించిన దుర్గామాత మండపాలతో పాటు మావల, వాఘాపూర్, బట్టి సావర్గం, దుబ్బగూడలో ప్రతిష్టించిన దేవీ మండపాలను కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారికి మనం సేవ చేస్తే.. అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా తమకు ఉంటాయని తెలిపారు. అమ్మవారి కృప కటాక్షాలతో ప్రజలు అంతా సుఖ, సంతోషాలతో ఉండాలని.. ఆనందమైన జీవనాన్ని గడపాలని కోరారు. విజయదశమి పండుగను అందరూ విజయవంతంగా జరుపుకోవాలని ప్రజలందరికీ దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## వాహనాలకు ఆయుధపూజ



**జన్నారం, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండల కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రంలో దసరా పండుగను పురస్కరించుకొని అగ్నిమాపక వాహనాలకు అధికారులు సిబ్బంది బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్థానిక ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఫైర్ ఇంజిన్ బైకులు ఇతర పరికరాలకు హారతి ఇచ్చి పూజలు చేశారు ప్రతి సంవత్సరం ఈ ఆయుధ పూజ చేయడం ఆనవాయితీగా వస్తోందని సిబ్బంది తెలిపారు ఈ కార్యక్రమంలో అగ్నిమాపక అధికారులతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

# విజయ దశమి వేడుకలకు సర్వం సిద్ధం

**ఆసిఫాబాద్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
విజయానికి సూచికగా జరుపుకునే పండుగే విజయదశమి.. విజయదశమి చాలా విశిష్టమైన రోజు. ఈ రోజున చేపట్టిన ప్రతీ పనిలో విజయం లభిస్తోందని నమ్మకం. విజయదశమి అంటే విజయాలను కలుగచేసే దశమి అని అర్థం. చెడు మీద మంచి విజయం సాధించినందుకు గుర్తుగా మనం విజయ దశమి పండుగను ఏటా జరుపుకుంటాం. విజయదశమి రోజున ప్రారంభించే ఏ పని అయినా అఖండ విజయం సాధిస్తుందని పురాణాలు చెబుతున్నాయి. దీనినే దసరా పండగ అని కూడా అంటారు. మహిషాసురుడు అనే రాక్షసుడు లోకకంటకుడుగా మారి ముల్లోకాలలో స్వైర విహారం చేశాడు. తట్టుకోలేని దేవతలు మహిషాసురుడిని సంహరించాలని జగన్మాతను కోరారు. దేవతల కోరిక మేరకు జగన్మాత తొమ్మిది రోజులు మహిషాసురుడితో యుద్ధం చేసి పదోరోజున రాక్షసుడిని సంహరించారు. దీంతో రాక్షస పీడ విరగడైనందుకు గుర్తుగా దసరాగా జరుపుకుంటారు. అశ్వయుజ శుద్ధ పాడ్యమి మొదలుకొని నవమి వరకు దేవి నవరాత్రులు జరుపుకుంటాం. ఈ తొమ్మిది రోజులు దుర్గాదేవిని వివిధ రూపాల్లో అలంకరించి అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారిని పూజిస్తారు. ఆశ్వయుజ మాసం నుంచి వర్ష రుతువు వెళ్లి శరద్ రుతువు ప్రవేశిస్తుంది. కనుక ఈ నవరాత్రులను శరన్నవరాత్రులు అని అంటారు. దేవీ నవరాత్రులలో పదోరోజు విజయ దశమి అని అంటారు.



**జిల్లాలో ఏర్పాట్లు పూర్తి..**
కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో దసరా ఉత్సవాలను గురువారం అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేశారు. జిల్లా కేంద్రమైన ఆసిఫాబాద్‌లో పెద్దవాగు నది తీరాన ఏర్పాట్లను ఉత్సవ సమితి ఆధ్వర్యంలో పూర్తి చేశారు. కాగజ్‌నగర్ పట్టణంలో విజయ దశమి ఉత్సవాలతో పాటు రావణ దహన కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ఉత్సవాల ఏర్పాటు పనులను అధికారులు పరిశీలించారు. భక్తులకు ఇబ్బందులు కలుగ కుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కాగజ్‌నగర్ పట్టణంలో త్రిశూల్ పహాడ్, శివమల్లన్న ఆలయ ప్రాంగణంలో ఉత్సవాలు జరుపుకునేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సిర్పూర్(టి), కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూరు, దహెగాం, రెబ్బెన, వాంకిడి, కెరమెరి, జైనూర్, సిర్పూర్ (యూ), లింగాపూర్, తిర్యాణి మండలాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు.దసరా రోజున పాలపిట్ట దర్శనం, జమ్మి చెట్టు పూజ, బంధుమిత్రుల ఆశీర్వాదాలు ప్రత్యేకంగా కనిపిస్తాయి. ఈ రోజున పాలపిట్ట కనిపిస్తే శుభంగా భావిస్తారు. శమి వృక్షానికి పూజలు నిర్వహించి ఆ ఆకులతో శుభాకాంక్షలు చెప్పుకుంటారు. కొత్త పనులను, కార్యక్రమాలను కూడా ఈ రోజున ప్రారంభిస్తే విజయవంతమవుతాయని నమ్ముతారు. దశమి వేడుకలకు పోలీసులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆటోను ఢీకొన్న ఆర్టీసీ బస్సు

**గుడిహత్నూర్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
బుధవారం గుడిహత్నూర్ మండలంలోని శర్మ దాబా సమీపంలో జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. గుడిహత్నూర్ నుంచి ఆదిలాబాద్ వైపు వెళ్తున్న ఆటోను మహారాష్ట్రకు చెందిన బస్సు ఢీకొట్టింది. స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన డ్రైవర్‌ను 108 అంబులెన్స్‌లో రిమ్స్ ఆసుపత్రికి తరలించారు.

# నేడు బంద్.. పోటెత్తిన మందుబాబులు

## లిక్కర్ మార్ట్ వద్ద ట్రాఫిక్ జాం - ఇబ్బందుల్లో వాహనదారులు

**మంచిర్యాల, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
తెల్లారితే దసరా.. కానీ, గాంధీ జయంతి కూడా కావడంతో ముందుగానే మందుబాబులు వైన్ షాపులకు పోటెత్తారు. రాత్రి 11 దాటితే చుక్క దొరకడం కష్టమవుతుందని మద్యం దుకాణాల వద్ద బారులు తీరారు. అలాగే, మాంసం దుకాణాలూ బంద్ కానుండటంతో.. మాంసం కొనుగోలు చేసి తీసుకెళ్లారు. దీంతో మద్యం, మాంసం దుకాణాలు కిటకిటలాడుతున్నాయి. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని వెంకటేశ్వర థియేటర్ ప్రధాన రహదారి తెలంగాణ లిక్కర్ మార్ట్ వద్ద మందు ప్రేమికులు గుమ్మిగూడారు. రేపు గాంధీ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం వైన్ షాపులను బందు చేస్తూ ప్రకటించింది. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం ఏడు గంటల ప్రాంతంలో తెలంగాణ లిక్కర్ పార్ట్ ముందర మందు ప్రేమికులు మందు కొనుగోలు చేశారు. ప్రధాన రహ దారిపై కార్లు పార్కింగ్ చేయడంతో వచ్చిపోయే వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ప్రధాన చౌరస్తా కావడంతో లిక్కర్ మార్ట్ ముందు రోడ్డు




పై కార్లు, ద్విచక్ర వాహనాలు నిలపడం ఏంటని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. నడిరోడ్డుపైనే వా హనాలు ఆపడం మూలంగా ప్రమాదాలు జరుగుతయాన్నారు. సంబంధిత అధికారులు వాహనాలు నిలిపిన వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.



### జిల్లా ప్రజలందరికీ
## దసరా శుభాకాంక్షలు

**ఆసిఫాబాద్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా విజయదశమిని జరుపుకుంటామని కొమురం భీం జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మంచి మార్గాన్ని ఎంచుకొని జీవితంలో పైకి ఎదుగుతూ సమాజ బాగు కోసం పాటుపడాలన్నారు. జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులకు, సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. చేసే ప్రతి మంచి పనిలో విజయం చేకూరాలని, అదేవిధంగా శాంతి భద్రతల పరిరక్షణలో, నేరాల నియంత్రణలో జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు ముందు ఉంటుందని ఆయన ఆకాంక్షించారు.

## 'కలెక్టరేట్‌ను తరలించొద్దు'



**ఆదిలాబాద్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని తరలించొద్దని సావిధాన్ బచావో దేశ్ బచావో జిల్లా అధ్యక్షుడు సంతోష్ కుమార్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. పాత భవనాన్ని తొలగించి అదే స్థలంలో కొత్త భవనాన్ని నిర్మించాలని బుధవారం బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనారిటీ పరిరక్షణ సమితి, ఇతర సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పేర్కొన్నారు.

## రోడ్డును బాగు చేసుకున్న యూత్ సభ్యులు



**జన్నారం, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని భంగ్యానాయక్ తండ యూత్ సభ్యులు రోడ్డును బాగు చేయించుకున్నారు. భారీ వర్షాలకు ఆ గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా బురద మయంగా మారింది. రోడ్డుపై కనీసం నడవలేని పరిస్థితి ఉందని యూత్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. వారందరూ కలిసి రోడ్డుపై పేరుకుపోయిన బురదను, మట్టిని తొలగింపజేసి రహదారిని బాగు చేసుకున్నారు.

## 'మాంసం షాపులు తెరవకూడదు'

**జన్నారం, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**



గాంధీ జయంతిని పురస్కరించుకుని నేడు జన్నారం మండల కేంద్రం పరిధిలోని చికెన్, మటన్, చేపలు, మాంసం విక్రయదారులు, మద్యం షాపుల యజమానులు తప్పనిసరిగా తమ దుకాణాలను మూసి వేయాలని జన్నారం మండల ఈవో రాహుల్ బుధవారం ఓ ప్రకటనలో ఆదేశించారు. మండలం వ్యాప్తంగా ఎలాంటి జంతు వధ చేయరాదని స్పష్టం చేశారు. ఆదేశాలను ఉల్లంఘిస్తే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటాతమన్నారు.

### మహిషాసురమర్దినిగా
## దుర్గామాత దర్శనం



**మందమర్రి, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
దేవి శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకొని బుధవారం పట్టణంలోని కేకే-1 సిఎస్పి సమీపంలో గల దుర్గ భవాని దేవాలయంలో నిర్వహిస్తున్న నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా పదవ రోజైన బుధవారం అమ్మవారు మహిషాసుర మర్దిని అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ పి సతీష్ కుమార్ అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆయనకు స్వాగతం పలికి, శాలువాతో సన్మానించి, ఆశీర్వచనం అందించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి నర్సింగ్ భవాని దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

### అమ్మవారి కరుణాకటాక్షాలు
## జిల్లా ప్రజలపై ఉండాలి

**ఆదిలాబాద్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదిలాబాద్ జిల్లాలోని పలు దుర్గామాత మండపాలను ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ దర్శించుకున్నారు. బోథ్ మండల కేంద్రం, ఇచ్చోడ మండలంలోని పిప్రి గ్రామంలోని దుర్గామాత మండపాల వద్ద ఎంపీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరోవైపు మహారాష్ట్రలోని ప్రసిద్ధిగాంచిన కేలాపూర్ జగదాంబ మాతను ఎమ్మెల్యే పాయల్ శంకర్ దర్శించుకున్నారు. అదేవిధంగా మావల మండలం గ్రీన్ వ్యాలీ కాలనీలోని త్రిశక్తి దుర్గామాత ఆలయాన్ని ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అటు అమ్మవారి దయతో ప్రజలు అందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు. ప్రతి ఏడాది దసరా ఉత్సవాల్లో భాగంగా ఆలయానికి భారీ సంఖ్యలో ఆదిలాబాద్ నుండి భక్తులు తరలి రావడం జరుగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.



# ఓటు చోరీకి వ్యతిరేకంగా సంతకాల సేకరణ



### నవంబర్‌లో చీరల పంపిణీ - డీసీసీ అధ్యక్షురాలు సురేఖ

**మంచిర్యాల, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
ప్రతీ సంవత్సరం చేపట్టే చీరల పంపిణీ కార్యక్రమాన్ని నవంబరు నెలలో చేపడతామని డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అనారోగ్య కారణాల వల్ల చీరల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టడం జరగలేదని, నవంబరు నెలలో రఘుపతిరావు ట్రస్టు ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని మహిళలందరికి చీరల పంపిణీని చేపడతామని అన్నారు. ఓటు చోరీ కార్యక్రమంలో భాగంగా మంచిర్యాల నియోజకవర్గంలో 1 లక్షా 50 వేల సంతకాల సేకరణ చేపడతామన్నారు. ఓటు చోరీతో బీజేపీ ప్రభుత్వం గద్దెనెక్కిందన్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు చిట్ల తిరుపతి, తాజా మాజీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## నిర్మల్‌కు దుబాయ్ యువరాజు..?

**సారంగాపూర్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రానికి దుబాయ్ యువరాజు వస్తున్నారని బుధవారం పొద్దున నుంచి ప్రచారం మొదలైంది. ఆ స్థాయిలో దుబాయ్ యువరాజును పోలి ఉన్న ఫ్లెక్సీలు పెద్ద ఎత్తున వెలిశాయి. వివరాల్లోకి వెళితే... నిర్మల్ జిల్లా సారంగపూర్ మండలం చించోలి (బి) గ్రామానికి చెందిన తడక చంద్రశేఖర్, విజయ్ ఇద్దరు అన్నదమ్ములు. వీరిద్దరూ కొన్నేళ్లుగా గల్ఫ్ దేశాల్లో ఉంటున్నారు. అక్కడే వీరితో దుబాయ్‌కి చెందిన మొహమ్మద్ అబ్దుల్లా మొహసిన్ అనే యువ వ్యాపారవేత్తతో సంబంధాలు పెరిగాయి. చంద్రశేఖర్ తో కలిసి 21 సంవత్సరాలు ఆ వ్యాపారవేత్త సంబంధాలు కలిగి ఉన్నారు. తాజాగా సారంగపూర్ మండలంలోని చంద్రశేఖర్ సోదరులు సొంతగా పెట్రోల్ పంపు ఏర్పాటు చేశారు. బుధవారం ప్రారంభోత్సవం పెట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి దుబాయి నుండి తమ మిత్రుడిని ఆహ్వానించారు. ఇండియా మిత్రుల ఆహ్వానం మేరకు యువ వ్యాపారవేత్త దుబాయ్ నుండి నిర్మల్ వచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీహరి రావు, మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి తదితర ప్రముఖులు హాజరయ్యారు. కాగా దుబాయ్ షేక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దుబాయ్ నుండి మిత్రుడు కొత్త వ్యాపారం ప్రారంభోత్సవానికి హాజరు కావడం గొప్ప విషయం అంటూ స్థానికులు కొనియాడారు.

### నిర్మల్ డిప్యూటీ కలెక్టర్‌గా
## రాకేష్ బాధ్యతలు స్వీకరణ

**నిర్మల్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లాకు ఇటీవల గ్రూప్-1 నియామకాలలో భాగంగా డిప్యూటీ కలెక్టర్‌గా నియమించబడిన ఇళ్ళందుల రాకేష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్‌ను బుధవారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాకేష్ అదనపు కలెక్టర్‌కు పూలమొక్కను అందజేయగా, అదనపు కలెక్టర్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



## నేతలకు సవాల్‌గా
# మారిన జెడ్పీ ఎన్నికలు

**ఆదిలాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)** స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం మొదలైన నేపథ్యంలో ప్రధాన రాజకీయ పక్షాలు జిల్లా పరిషత్ చైర్మన్ పదవులు టార్గెట్గా పావులు కదుపుతున్నాయి. ఇప్పటి నుంచి జిల్లా పరిషత్ చైర్మన్ స్థాయి పదవులకు అర్హత ఉన్న నేతల వెతుకులాట మొదలుపెట్టారు. అధికార కాంగ్రెస్ పార్టీ సహా, జాతీయస్థాయిలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ, ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి పార్టీలు జిల్లా పరిషత్ ఎన్నికలను అత్యంత కీలకంగా తీసుకుంటున్నాయి. మండల పరిషత్, ఎంపీటీసీ, సర్పంచ్.. ఎన్నికలు ఎలా ఉన్నా జిల్లా పరిషత్ స్థానాలను కైవసం చేసుకుంటే భవిష్యత్ ఎన్నికలకు సంకేతంగా ఉంటాయన్న ఆలోచనతో ఆయా రాజకీయ పార్టీలు కసరత్తు మొదలుపెట్టాయి. జిల్లా పరిషత్ ఎన్నికలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ప్రధాన రాజకీయ పక్షాల నేతలకు అగ్నిపరీక్షగా మారుతున్నాయి తూర్పు జిల్లాలో అధికార కాంగ్రెస్ పార్టీకి అధినేతగా ఉన్న మంత్రి వివేక్ ఎన్నికల్లో సత్తా చాటుతారా అన్న ప్రశ్న మొదలైంది మంచిర్యాలజిల్లాలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుతో తీవ్ర విభేదాలు ఉన్నాయి. మరోవైపు ఆసిఫాబాద్ నియోజకవర్గంలో డిసిసి అధ్యక్షుడు విశ్వప్రసాద్ ఆ నియోజకవర్గ ఇన్చార్జి శ్యాంనాయక్ నడుమ తీవ్ర విభేదాలు ఉన్నాయి. భారతీయ జనతా పార్టీకి సంబంధించి తూర్పు జిల్లాలో బలమైన కేడర్ లేదు. గులాబీ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ అసలు ఇటు రావడమే లేదు. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే లక్ష్మి ఎన్నికలను అగ్నిపరీక్షగా ఎదుర్కోబోతున్నారు.

**పశ్చిమ జిల్లాలో...**

ఉమ్మడి ఆదిలాబాద్ పశ్చిమ జిల్లాలో భారతీయ జనతా పార్టీకి పెద్దది ఎక్కువగా ఉన్న నిర్మల్ ఎమ్మెల్యే బీజేఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డికి జెడ్పి ఎన్నికలు అత్యంత కీలకంగా మారుతున్నాయి. నిర్మల్ జిల్లాలో మరో శాసనసభ్యుడు రామారావు పటేల్‌తో కలిసి జెడ్పిపీఠం కైవసం చేసుకుంటారా అన్నది ప్రశ్నగా ఉంది. నిర్మల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీహరి రావు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారని ప్రచారం జరుగుతున్నది ఖానాపూర్ శాసనసభ్యుడు బొజ్జు పటేల్‌కు సైతం ఎన్నికలు కీలకంగా మారాయి. ఆదిలాబాద్ జిల్లాలోనూ మాజీ మంత్రి జోగు రామన్న ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నారని చెబుతున్నారు. కాంగ్రెస్ ఇంచార్జీ కంది శ్రీనివాస్ రెడ్డి ఇటీవలనే ఆ పార్టీలో చేరిన తన రాజకీయ ప్రత్యర్థులను కలుపుకొని ఎలా వెళ్తారు అన్నది కూడా చర్చకు దారి తీస్తున్నారు. ఆ జిల్లాలో బిజెపి శాసనసభాపక్ష ఉపనేత పాయల్ శంకర్ సైతం ఎన్నికల పట్ల ఎలాంటి వైఖరి తీసుకుంటారన్నది చర్చగా మారింది.




### ఊరంతా ఎస్టీలు..
## బీసీ రిజర్వేషన్..!

**కుభీర్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)** ఊరు ఊరంతా ఎస్టీ సామాజిక వర్గానికి చెందినవారుంటే సర్పంచి రిజర్వేషన్ కోటా మాత్రం బీసీ వరానికి కేటాయించారు. నిర్మల్ జిల్లా కుబీర్ మండలంలోని ఫకీర్ నాయక్ తండలో మొత్తం గిరిజనులు ఉన్నారు. గత ఎన్నికల్లో కొత్తగా ఏర్పడిన గ్రామ పంచాయతీకి ఎస్టీ మహిళా రిజర్వేషన్ కేటాయించారు. ఇప్పుడు పోటీ చేసేందుకు ఓటరు లేని బీసీ సామాజిక వర్గానికి రిజర్వేషన్ కేటాయించారు. పల్లెలు, తండాలు, గుడాలు, కూడా అభివృద్ధి చెందడానికి కొత్త పంచాయతీలను గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ రిజర్వేషన్‌తో ఎన్నిక జరుగకుండా పోతుందని స్థానికుల్లో ఆందోళన నెలకొంది. గ్రామపంచాయతీలో ఉన్న సామాజిక వర్గాలను దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్ కేటాయించాలని ఫకీర్ నాయక్ తండా వాసులు డిమాండ్ చేస్తున్నారు. రిజర్వేషన్‌ను మార్చాలని జిల్లా, డివిజన్, మండల, అధికారులకు వినతి పత్రాలను అందజేశారు. బీసీ రిజర్వేన్ మార్చక పోతే ఆమర నిరాహార దీక్షకు దిగుతామని స్థానికులు అంటున్నారు.

## రిమ్స్‌లో ఆయుధ పూజ

**ఆదిలాబాద్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)** దసరా నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదిలాబాద్ లోని రిమ్స్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో బుధవారం ఆయుధ పూజ నిర్వహించారు. రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, సూపరింటెండెంట్ బండారి నరేందర్, ఆర్ఎంఓ చంపత్ రావు, సిబ్బంది ఆసుపత్రిలోని వివిధ విభాగాల పరికరాలకు పూజలు చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యమన్నారు.

## విజయదశమికి ముమ్మరంగా ఏర్పాట్లు



**ఖానాపూర్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)** ఖానాపూర్ పట్టణంలో నేడు జరగబోయే విజయదశమి పండుగ సందర్భంగా ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. హిందూ ఉత్సవ కమిటీ తరఫున అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. దీంట్లో భాగంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రావణాసుర భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఏర్పాట్లను ఉత్సవ కమిటీ సభ్యులు బుకా వెంకటేశ్వర్లు, చింతామణి కృష్ణ, పడాల రాజశేఖర్, మానాల శంకర్, శ్యాం పర్యవేక్షిస్తున్నారు. జమ్మికు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.

## మంచిర్యాలలో రెచ్చిపోతున్న శునకాలు



### గుంపులు, గుంపులుగా వీధుల్లో సంచారం
### ఇబ్బందులు పడుతున్న ప్రజలు

**మంచిర్యాల, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)** మంచిర్యాలలో వీధికుక్కల సంచారం తీవ్ర సమస్యగా మారింది. పలు కాలనీల్లో గుంపులుగా తిరుగుతూ రాకపోకలు సాగించే వారిపై దాడి చేయడానికి యత్నించడం ప్రజల్లో భయాందోళనలు కలిగిస్తోంది. వాహనదారులను వెంబడించడం వల్ల పలువురు ప్రమాదాలకు గురయ్యే పరిస్థితులు ఉత్పన్నమవుతున్నాయి. ముఖ్యంగా పట్టణంలోని హైటెక్ కాలనీ ఫేజ్-2, లక్ష్మిగర్, వికాస్‌నగర్, హమాలీవాడ, కాలేజీరోడ్, తదితర ప్రాంతాల్లో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తోంది. రాత్రి పగలు తేడా లేకుండా వీధి కుక్కలు సంచరించడంతో పిల్లలను బయటకు పంపలేని పరిస్థితి ఏర్పడింది. వృద్ధులు కూడా రోడ్లపైకి రావడానికి వెనుకాడుతున్నారు. ఉదయం, సాయంత్రం వాకింగ్‌కు వెళ్లే వారు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయంలో మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



## జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు

**ఆదిలాబాద్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)** జిల్లా ప్రజలకు ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. చెడుపై మంచి విజయం సాధించిన సందర్భంగా జరుపుకునే ఈ పండుగను ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. తెలంగాణ సాంస్కృతిక జీవన విధానంలో దసరాకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. శమిపూజ చేసి జమ్మి ఆకును బంగారంగా భావించి పెద్దల ఆశీర్వాదం తీసుకోవడం.. శుభసూచకంగా భావించే పాలపిట్టను దర్శించుకోవడం తెలంగాణకు ప్రత్యేకమని కలెక్టర్ అన్నారు. జిల్లా ప్రజలందరు సుఖసంతోషాలతో, ఆనందంగా ఈ పండుగ జరుపుకోవాలని ఆకాంక్షిస్తూ జిల్లా ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు

## డీఎస్పీ సాధించిన అభ్యర్థికి సన్మానం



**జన్నారం, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)** గ్రూప్ 1 లో డీఎస్పీగా పోస్టింగ్ పొందిన పోనకల్ కి చెందిన నాగూరు అనిల్ కుమార్‌ను శ్రీసిద్ధి వినాయకా యూత్ సభ్యులు అందరు కలిసి బుధవారం జన్నారం మండల కేంద్రంలో ఘనంగా సన్మాంచడం జరిగింది. కార్యక్రమంలో సిద్ధి వినాయక యూత్ అధ్యక్షులు శ్రీరాంమోజు శ్రవణ్, చింతల, వెంకటేష్, శరత్ చంద్ర, వినోద్, సత్యనారాయణ టీచర్, రవీందర్, వెంకటేష్, శేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

**బెజ్జూర్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)** బెజ్జూర్ మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై అతివేగంతో ద్విచక్ర వాహనం వచ్చి ఓ వ్యక్తిని ఢీకొనడంతో ఒకరికి గాయాలయ్యాయి. కాలుకు గాయం కావడంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్సనందించారు.



# డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్న రోడ్డు
### వ్యాధులు ప్రబలే ప్రమాదం

**బోథ్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)** నియోజకవర్గ కేంద్రంలోని మర్ల పెల్లి రోడ్డుపై చెత్త కుప్పలు డంపింగ్ యార్డ్‌ను తలపిస్తున్నాయి. పలువురు రోడ్లపై చెత్తను పడేయడం అది కాస్త కుప్పలు కుప్పలు గా ఏర్పడి రోడ్డు మొత్తం చెత్తా చెదారంతో అస్తవ్యస్తంగా తయారై ఉండడంతో వాటిలో కుక్కలు, ఆవులు, ఈగలు దోమలకు అడ్డాలుగా మారాయి. పరిసర ప్రాంతాల్లో నివాసం ఉంటున్న ప్రజలకు డెంగీ, టైఫాయిడ్, మలేరియా ఇతర వ్యాధులు వచ్చే అవకాశం ఉందని పరిసర ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు. అంతే గాకుండా పారిశుధ్యం వలన దుర్గంధభరితమైన వాసన వెదజల్లుతుండడంతో ఆ రోడ్డుపై వెళ్లే వారు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు వెంటనే స్పందించి కుప్పలు కుప్పలుగా ఉన్న చెత్త కుప్పలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ సెక్రటరీ అంజయ్యను అడగగా గ్రామ పంచాయతీ కార్మికులు ప్రతి రోజు ట్రాక్టర్ ట్రాలీలో



కాలనీలలోని చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్‌కు తరలిస్తున్నామన్నారు. ఆ ప్రాంతంలో ఎవరైతే చెత్త వేస్తారో వారికి రూ.500 జరిమానా విధిస్తామన్నారు. రోడ్డుపై డంపింగ్ యార్డుగా మారిన చెత్త కుప్పలను తీసివేయిస్తామన్నారు.



## నిర్మల్ సీఎస్ఆర్ ఎంవోగా రవి

**నిర్మల్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా మెడికల్ కాలేజ్ బోధన ఆసుపత్రి సి ఎస్ ఆర్ ఎఫ్ ఎంఒగా నిర్మల్కు చెందిన డాక్టర్ చింతపండు రవి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఆర్మూర్ ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రవిని నిర్మల్ ఆసుపత్రికి బదిలీ చేయడంతో ఆయన ఆసుపత్రిలో బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు నిర్మల్ వైద్యులు సిబ్బంది పూలగుచ్ఛంఅందించి అభినందనలు తెలిపారు.

## మళ్లీ బీఆర్ఎస్‌కే పట్టం కడతారు

**ఆదిలాబాద్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, స్థానిక సంస్థల ఎన్నికలు ఎప్పుడు వచ్చినా బీఆర్ఎస్ పార్టీకి పట్టంకట్టేందుకు ప్రజలు ఎదురుచూస్తున్నారని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న అన్నారు. సాత్నాల మండలం యువజన కాంగ్రెస్ నాయకుడు సతీష్ కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరుపై అసంతృప్తితో బుధవారం మాజీ మంత్రి సమ క్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు జోగు రామన్న మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. బీజేపీ, కాంగ్రెస్ నాయకులు, ప్రజా ప్రతినిధులు ఆదిలాబాద్ అభివృద్ధిపై దృష్టి సారించకుండా మాటలకే పరిమితం అయ్యారని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెట్టు ప్రహ్లాద్, దేవన్న, లక్ష్మణ్, ప్రమోద్, మతిన్ పాల్గొన్నారు.

## గంజాయి విక్రేతకు మూడేళ్ల జైలు

**ఆదిలాబాద్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
గంజాయి విక్రయిస్తున్న కేసులో నిందితుడికి ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం దాబా(బి) గ్రామానికి చెందిన దుర్గం బాపూరావుకు జిల్లా మొదటి అదనపు న్యాయమూర్తి పి. శివరామ్ ప్రసాద్ మూడేళ్ల జైలు, రూ. 10వేల జరిమానా విధిస్తూ తీర్పును వెలువరించారు. ఆదిలాబాద్ ఎక్సైజ్ సీఐ రేండ్ల విజేందర్ తెలిపిన వివరాల మేరకు 2021 అక్టోబర్ 2ననిందితుడు ఉట్నూర్ లో గంజాయి విక్రయిస్తుండగా స్టేషన్ ఎక్సైజ్ పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారు. ఈ కేసులో కోర్టు డ్యూటీ ఎక్సైజ్ కానిస్టేబుల్ విశాల్ ప్రవేశపెట్టిన ఏడుగురు సాక్షులను పీపీ సంజయ్ కుమార్ వైరాగారే విచారించి నేరాన్ని రుజువు చేశారు. న్యాయమూర్తి నిందితులకు శిక్షను ఖరారు చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**కడెం, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
కడెం మండలంలోను దసరా పండగ పూట విషాదం చోటు చేసుకుంది. కడెం మండలంలోని ధర్మాజీపేట గ్రామానికి చెందిన చందు అనే వ్యక్తి మండల కేంద్రం లో ఉన్న పనులు ముగించుకొని తిరిగి తమ గ్రామం ధర్మాజీపేటకు వెళుతున్న క్రమంలో ధర్మాజీపేట టర్నింగ్ వద్ద టాటా మ్యాజిక్ ని ఢీకొనగా చందు అక్కడికక్కడే మృతి చెందాడు. చందు మృతి చెందడం తో ఆ గ్రామం విషాదంలో మునిగింది. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# గుంతలమయంగా మామిడిగట్టు రోడ్డు



**మందమర్రి, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రం నుంచి నెన్నెల, భీమారం మండలాలకు వెళ్ళే గ్రామీణ రహదారి మామిడిగట్టు శివారులో భారీ గుంతలతో ప్రమాదాలకు నిలయంగా మారింది. మండలంలోని సారంగపల్లి, చిర్రకుంట, ఆదిల్‌పేట, పొన్నారం, మామిడిగట్టు, గ్రామాల ప్రజలతో పాటు నెన్నెల, భీమారం మండలాల ప్రజలు మం దమర్రి మండల కేంద్రానికి చేరుకోవాలంటే ఈ రహదారి గుండానే ప్రయాణించాల్సి ఉంటుంది. గ్రామీణ రహదారి గుంతలు పడి ప్రమాదకరంగా మారడం పట్ల వాహనదారులు, మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

**నాసిరకం పనుల మూలంగా...**
కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం భాగంగా గ్రామాలకు రహదారుల వ్యవస్థను మెరుగుపరిచింది. మండల కేంద్రం నుంచి మామిడిగట్టు వరకు 10 కిలో మీటర్ల పిడబ్ల్యూడి రోడ్ బిటి రోడ్డు పనులు చేపట్టిన కాంట్రాక్టర్ నాసిరకంగా పూర్తి చేయడంతో రహదారిపై గుంతలు పడి అధ్వాన్నంగా మారాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**తరచూ ప్రమాదాలు..**
గుంతల మయమైన రహదారితో ప్రాణాల చేతిలో పెట్టుకొని, ప్రయాణాలు చే యాల్సి వస్తుందని అత్యవసర సమయాల్లో ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు ఆసుపత్రికి వెళ్లాలంటే ఈ రహదారి ప్రయాణం మరింత నరకప్రాయంగా మారిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంత్రి గడ్డం వివేక స్వామి ప్రాతినిధ్యం వహిస్తున్న చెన్నూరు నియోజక వర్గంలో గ్రామీణ ప్రజలు పడుతున్న ఇబ్బందులను గమనించి, రహదారికి మరమ్మతులు నిర్వహిం చి, మెరుగైన సౌకర్యం కల్పించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# ఘనంగా మహిషాసుర దహనం



**బోథ్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
నియోజకవర్గ కేంద్రంలోని స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో బుధవారం దుర్గా కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మైసాసురా దహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వేద పండితుల సమక్షంలో దుర్గా మాతకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం శోభా యాత్రను ప్రారంభించారు. ఈ శోభాయాత్ర ప్రధాన విధుల గుండా కేరళ నుండి వచ్చిన డోలు వాహిద్య కళాకారులు, నేరేడుపల్లి నుండి వచ్చిన ఆదివాసీ కళాకారుల నృత్యాలతో స్థానిక మార్కెట్ యార్డ్‌కు చేరుకుని మైసాసురా దహ న కార్యక్రమాన్ని నిర్వహించారు. దహన కార్యక్రమాన్ని తిలకించెందుకు వేలాదిగా ప్రజలు తరలివచ్చారు. నేరడిగొండ మండల కేంద్రంలో నిర్వహించిన రావణ దహన కార్యక్రమంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పాల్గొని స్థానికులతో కలిసి రావణ దహనం చేశారు. ఏమ్మెల్యే వెంట మండల నాయకులు, కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.

# జోరుగా కల్తీ నూనెల విక్రయాలు

**మంచిర్యాల, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
కల్తీ నూనెల విక్రయాల దందా ఇష్టారాజ్యమైంది. మంచిర్యాల జిల్లాలో కొందరు నూనె వ్యాపారుల ఆగడాలు ఆడిందే ఆటగా.. పాడిందే పాటగా మారింది. ఓవైపు నిత్యావసర సరుకుల ధరలతో సామాన్య ప్రజలు ఆందోళన చెందుతుండగా మరోవైపు కల్తీ నూనెల వ్యవహారంతో జనం బెంబేలెత్తిపోతున్నారు. ఏది అసలో.. ఏదో కల్తీనో తెలియక అయోమయానికి గురతున్నారు. జిల్లాలో కొందరు బడా వ్యాపారస్తులు అక్రమ మార్గంలో కల్తీ నూనెను తయారు చేస్తూ గుట్టుచప్పుడు కాకుండా దందాను సాగిస్తున్నారు. లూస్ ఆయిల్ అమ్మొద్దని ప్రభుత్వం నుంచి నిబంధనలు ఉన్నప్పటికీ కొందరు వ్యాపారులు కొత్త పేర్లతో ఎత్తుగడలు వేస్తూ దందా సాగిస్తున్నారు. కల్తీని అరికట్టాల్సిన అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కేంద్రంగా బెల్లంపల్లి ఎర ప్రాంతా లకు హెూల్సేల్ అమ్మకాలను సాగిస్తున్నట్లు తెలుస్తోంది.

**జిల్లా కేంద్రంగా వ్యాపారం..**
జిల్లా కేంద్రం మార్కెట్లో కొందరు ఆయిల్ బ్రాండ్ పేరుతో బోర్డులు పెట్టుకుని షాపుల్లో యథేచ్ఛగా దీపం నూనె పేరుతో లూజ్ ను నేను పావు లీటరు రూ. 53, అర లీటరు రూ. 110, లీటరు నూనె రూ. 160 ధరలకు విక్రయిస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. మార్కెట్‌లో డ్రమ్ములు, ప్లాస్టిక్ క్యాన్లు, తంసప్ బాటిళ్లలో కొలతలు చేస్తూ తూకం వేసి అధిక ధరలకు బహిరంగంగానే అమ్మకాలు సాగిస్తున్నారు. గానుగ పట్టిన నూనె పేరుతో పల్లి, నువ్వులు, ఆముదం వంటి వివిధ రకాల నూనెలను లీటర్లలో విక్రయిస్తున్నారు. ఏది కల్తీ, ఏది అసలు నూనె అనేది గుర్తుపట్టడం వీలుకాక సామాన్య జనం ఈ నూనెను కొనుగోలు చేస్తున్నారు. కల్తీ నూనెల తయారీ కేంద్రాలపై కల్తీ ఆహార నియంత్రణ అధికారుల నిర్లక్ష్యం తేటతెల్లమవుతుంది.

**దీపం నూనె పేరుతో..**
వరుస పండుగలు శ్రావణమాసం, గణపతి నవరాత్రి, దేవి శరన్నవరాత్రులలో సీజన్ మొత్తంగా కల్తీ నూనె విక్రయాలు సాగించే వ్యాపారులకు కలిసి వస్తుంది. దీపం నూనె పేరుతో మంచిర్యాల జిల్లా కేంద్రం మార్కెట్ తో పాటు చెన్నూరు, బెల్లంపల్లి తోపాటు కొమురం భీమ్ జిల్లా కేంద్రం ఆసిఫాబాద్, కాగజ్ నగర్ వంటి పెద్ద పెద్ద పట్టణాలలో బడా వ్యాపారస్తులు కల్తీ నూనె విక్రయాలు సాగిస్తున్నారని సమాచారం పల్లె గ్రామాల ప్రజలు పలు బ్రాండ్లతో ఉన్న దీపం నూనె బాటిల్స్ ను కొనలేని స్థితి వారు లూజ్ దీపం నూనెను వాడుతుండడం వ్యాపారస్తులకు కలిసి వస్తుంది. మార్కెట్లలో కల్తీ నూనెను గుట్టుచప్పుడు కాకుండా గోడౌన్లలో నిల్వచేసి రహస్య ప్రాంతాలకు తరలిస్తున్నారని సమాచారం. అధికారుల తనిఖీలు లేకపోవడంతో అక్రమంగా కల్తీ నూనె వ్యాపారం మంచిర్యాల, కొమురం భీం జిల్లాలో అడ్డగోలుగా బ్రాండెడ్లను పోలిన విధంగా నకిలీ ఆయిల్ తయారు చేస్తూ కల్తీ నూనెను మార్కెట్లలో నింపేస్తున్నారు. ధనార్జనే ధ్యేయంగా వ్యాపారాన్ని సాగిస్తున్నారు.

**బ్రాండ్ల పేరిట కనికట్టు..**
గానుగు పట్టి తీసిన పల్లి, తవుడు, నువ్వుల నూనె బ్రాండ్ల పేరుతో కిరాణా షాపుల్లో సామాన్య ప్రజలకు అంటకడుతూ వ్యాపారస్తులు నూనెల పేరును చెప్పి కనికట్టు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఇటీవల బెల్లంపల్లి పట్టణంలోని ఓల్డ్ జీఎం ఆఫీస్ చౌరస్తా దగ్గర శ్రీ నరసింహ ట్రేడర్స్ హెూల్ సేల్ ల్ షాపు వ్యాపారి డ్రమ్ములో నుండి తీసిన లూజ్ ఆయిల్ లీటర్ రూ. 160 ధరకు విక్రయించడంతో గమనించిన స్థానికులు మున్సిపల్ అధికారులకు సమాచారం అందించారు. దీంతో ఆ షాపులో అధికారులు అధికారులులూజ్‌గా అమ్ముతున్న ఆయిల్‌ను సీజ్ చేసి శాంపిల్ కోసం ఆఫీసుకు తరలించారు. కాగా షాపు యజమాని మాత్రం నకిలీ కాదు దీపం నూనె అంటూ అధికారులకు తెలియజేశాడు. నూనెను డ్రమ్ముల్లో నుండి లూజుగా అమ్మడం అధికారులను సైతం విస్తుగొలిపింది. శాంపిల్ టెస్ట్ కోసం ల్యాబ్ కు పంపిస్తామని అధికారులు తేల్చి చెప్పారు. ఇంత వరకు బాగానే ఉన్నా తనిఖీ చేసిన మున్సిపల్ సంబంధిత అధికారి ఒకరు షాపు యజమానికి పరిచయం ఉండడంతో సాయంత్రం వరకు ఆ లూజ్ ఆయిల్ డ్రమ్మును బయట ఉంచి అక్కడి నుండి వెళ్లిపోయారు. డ్రమ్ములో నుండి వ్యాపారి కొంత నూనెను తరలించినట్టు తెలుస్తోంది. అధికారులు తనిఖీలు నిర్వహించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.



### ఎమ్మెల్యే ఆధ్వర్యంలో
## బీఆర్ఎస్‌లో చేరికలు

**నార్నూర్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
బీఆర్ఎస్ పార్టీతోనే ప్రజాసం క్షేమం సాధ్యమవుతుందని ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. బుధవారం నియోజకవర్గంలోని నార్నూర్ మండలానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చౌహాన్ యశ్వంతరావు తోపాటు పలువురికి ఎమ్మెల్యే గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పాలన బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతుందని, ప్రజలు బీఆర్ఎస్ వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారికి సరైన గౌరవం, గుర్తింపు ఉంటుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకురాలు మార్సుకోల సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్, ఎస్పీలకు గ్రామస్తుల ఆహ్వానం




**తాంసి, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
తాంసి మండలంలోని కప్పర్ల గ్రామస్తులు బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ నెల 4న శనివారం సాయంత్రం నిర్వహించే బతుకమ్మ నిమజ్జన వేడుకలకు రావాలని కోరుతూ ఆహ్వానించారు. గ్రామస్థుల ఆహ్వానం మేరకు కలెక్టర్, ఎస్పీ నిమజ్జన కార్యక్రమానికి రావడానికి సానుకూలంగా స్పందించారని తెలిపారు.



## కొండచిలువ కలకలం

**వేమనపల్లి, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**
వేమనపల్లి మండల కేంద్రంలోని ప్రాణహిత కాలనీలో బుధవారం భారీ కొండచిలువ కలకలం సృష్టించింది. గంగు రమేష్‌కు చెందిన పాడుబడిన ఇంటి నుంచి బయటకు వచ్చిన కొండచిలువ రోడ్డు దాటి పరమేశ్వర్ ఇంటి వైపు వెళ్తుండగా మహిళలు గమనించారు. భయాందోళనకు గురైన స్థానికులు ఆ కొండచిలువను చంపేశారు.

మోహన్‌దాస్ కరమ్ చంద్ గాంధీ... ఉన్నతమైన ఆలోచనలు, ఉత్తుంగతరంగ సంభాషణలు, అత్యున్నత జీవన విధానం, ఆరోగ్యకర ఆహారనియమాలు... ఒకటి కాదు రెండు కాదు... కొన్ని వందల సదాలోచనల ఆచరణ కారణంగా మహాత్ముడయ్యాడు. జాతి పిత అయ్యాడు. అందరిచేత 'గాంధీజీ' అని పిలిపించుకున్నాడు.



# ఇది గాంధీ గీత

మానవజీవితంలో పొరపాట్లు చేయటం సర్వసాధారణం. చేసిన పొరపాట్లను దిద్దుకోవాలనుకోవటం ఉత్తముల లక్షణం. చేసిన తప్పులను నిర్భయంగా ఒప్పుకోవటం మహనీయుల లక్షణం. తన జీవితంలో చేసిన తప్పులు, తన మనసును కుదుట పరచిన పుస్తకాలు, తనకు సన్మార్గం చూపిన మహనీయులు... పలు అంశాలను ఏర్చికూర్చి సత్యశోధన చేసి పుస్తకాన్ని రచించిన బాపూజీ తన జీవన విధానం ద్వారా ఆదర్శంగా నిలిచారు. తన సత్యశోధనలో భగవద్గీత గురించి పలు అంశాలను ప్రస్తావించారు.

భగవద్గీత కంఠస్థం చేయడం వల్ల తన నడవడికను చక్కదిద్దుకోవడా నికి ఒక కరదీపిక దొరికినట్లయిందన్నారు.

''భగవద్గీత చదవడమంటే నాకు రోజూ చూసే నిఘంటువుగా మారింది. ఏవైనా ఆంగ్ల పదాలకు అర్థం తెలియకపోతే నిఘంటువు చూసి తెలుసుకుంటాం. నడవడికను సరిచేసుకోవాలంటే భగవద్గీతను చదువుతుండాలి. భగవద్గీత అనే నిఘంటువు నాకున్న ఈతి బాధల నుంచి ఉపశమనం పొందడానికి ఉపయోగపడింది. నాకు ఈ గ్రంథం మీద అత్యంత గౌరవం పెరిగింది'' అని స్వయంగా రాసుకున్నారు గాంధీజీ.

తనకు భగవద్గీత మీద నమ్మకం, అభిమానం చాలాకాలం నుండే ఉండేవని, కాని పలువురు మహనీయులతో కలిసి చదువుతూ, వారితో చర్చించిన తరవాత ఆ నమ్మకం మరింత బలపడిందని చెప్తారు గాంధీజీ.

''ఇప్పుడు ఇంకొంచెం లోతుగా చదవాలనుకున్నా. స్నానం చేసే సమయాన్ని శ్లోకాలు చదవటం కోసం కేటాయించుకున్నా. శ్లోకాల్ని కాగితం మీద రాసుకుని, గోడ మీద అంటించుకుని వాటిని చదువుతూ కంఠస్థం చేస్తూ, సాన్నం పూర్తిచేసేవాడిని. అలా సుమారు పదమూడు అధ్యాయాలు చదువుకున్నట్లు గుర్తు. నేను చాలాకాలంగా కలలుగన్న 'సత్యాగ్రహం' అనే ఆయుధాన్ని ఆచరణలో పెట్టడానికి భగవద్గీత బాగా ఉపయోగపడింది'' అని చెప్పుకున్నారు గాంధీజీ. భగవద్గీత గురించి చాలా విషయాలు చర్చించడమే కాకుండా, ఆ స్ఫూర్తి తన జీవితాన్ని ఎలా ప్రభావితం చేసిందో చాలా సరళంగా వివరించారు. ''ప్రతి హిందూ బాలుడు, బాలిక సంస్కృతం నేర్చుకోవడం అవసరమని గ్రహించాను'' అని సంస్కృత భాష ఆవశ్యకతను తెలుసుకుని, అందరికీ తెలియచెప్పారు.

''నీతికి సంబంధించిన ఒక ఛప్పయ్ ఛందం నా హృదయంలో చోటు చేసుకున్నది. ఆ పద్యంలో చెప్పబడిన – అపకారానికి ప్రతీకారం అపకారం కాదు, ఉపకారం సుమా! అను సూత్రం నా జీవితానికి మూలమైంది. ఆ సూత్రం నా మనసుపై రాజ్యం చేసింది. అపకారి మేలుకోరడం, మేలు చేయడం అంటే అనురాగం పెరిగింది'' అని స్వయంగా పేర్కొన్నారు గాంధీజీ. ఈ మాటలు వింటుంటే తెలుగులో 'ఉపకారికి ఉపకారము విపరీతము కాదు సేయ వివరింపంగా, అపకారికి ఉపకారము నెపమెన్నక సేయువాడు నేర్పరి సుమతీ'' అనే సుమతీ శతక పద్యం గుర్తుకు వస్తుంది. ఒక చెంప మీద దెబ్బ కొడితే, రెండో చెంప చూపించమన్నాడే కానీ, తిరిగి చెయ్యి చేసుకోమనలేదు గాంధీజీ. తను చదివిన దానిని ఆచరించడానికి కృషి చేసిన మహనీయుడు గాంధీజీ.

'తన దోషాల్ని సరిచేసుకుంటే అతడు ఉత్తముడవుతాడు' అనే శిలాక్షరాల వంటి మాటను కూడా గాంధీజీ 'సత్యశోధన' లో వివరించాడు. రామకృష్ణ పరమహంస వంటి మహనీయుడు తన దోషాలను సరిచేసుకున్న తరవాతే ఇతరులకు బోధించేవాడు.

మరోచోట 'ఇతరుల్ని సంస్కరించటం కోసం మరీ లోతుకు పోకూడదని గ్రహించా. తెలివితేటల్ని ఉపయోగించి సరళ ప్రయోగాలు చేస్తూ కృషి చేస్తే ఏ విషయమైనా తప్పక బోధపడుతుంది' అని చెప్తారు గాంధీజీ. మహాత్ముడి 'సత్యశోధన' లేక 'ఆత్మకథ' పుస్తకం ఎంతోమందికి వ్యక్తిత్వ వికాసానికి కరదీపికలా ఉపయోగపడుతుంది. గాంధీజీ మాటల్లో చెప్పాలంటే అదొక నిఘంటువు.

చివరగా 'శ్రవణుడంటే నాకు గురి. పితృసేవ అంటే నాకు ఆసక్తి' అనే గాంధీజీ మాటలు సర్వదా ఆచరణీయం. తను చిన్ననాటి నుంచి శ్రవణకుమారుడి కథ విని, ఆ కథను మననం చేసుకుంటూ పెరిగినట్లు గాంధీజీ పలు సందర్భాలలో ప్రస్తావించారు.

గాంధీజీ జీవితం ఎందరికో ఆదర్శం.





## స్వదేశీ సూత్రం..

జాతీయోద్యమం టైంలో గాంధీజీ చెప్పిన 'స్వదేశీ' సూత్రం ఇప్పటి గ్లోబలైజేషన్లో ఎంతో అవసరం. కట్టుకునే బట్ట దగ్గరి నుంచి లగ్జరియస్ కార్ల వరకు ఇప్పుడు ఎక్కువ భాగం మనదేశానికి వస్తున్నది విదేశాల్లో తయారైనవే. వీటి వల్ల ఇప్పటికే చాలా వరకు లోకల్ ఇండస్ట్రీస్, బిజినెస్లు దెబ్బతిన్నాయి. ఈ ముప్పును అప్పట్లోనే పసిగట్టారు గాంధీజీ. అప్పట్లో బ్రిటీష్ అధికారులు మనదేశంలో తయారయ్యే వస్తువులపై ఎక్కువ పన్నులు వేసేవాళ్లు. రకరకాల కారణాలు చెప్పి మన పరిశ్రమల్ని మూసివేయించేవాళ్లు. దాంతో మన ఆర్థిక రంగం దెబ్బతింది. చాలామందికి పనిలేకుండా పోయింది. మరోవైపు విదేశాల్లో తయారైన, ముఖ్యంగా బ్రిటన్ నుంచి వచ్చిన వస్తువులు మన మార్కెట్లో బలవంతంగా అమ్మేవాళ్లు. దీన్ని ఎదుర్కోవడానికే 'స్వదేశీ' నినాదం తెచ్చారు గాంధీజీ. విదేశీ వస్తువులు బహిష్కరించాలని, మనదేశంలో తయారైన వాటినే వాడాలని ప్రజలను కోరారు. ముఖ్యంగా మన ఖాదీ బట్టలే ధరించాలని కోరారు. అలా 'స్వదేశీ' ఉద్యమం అప్పట్లో దేశమంతటా బలంగా పాకింది. ఆ పిలుపును పాటించి ఇప్పటికీ ఖద్దరు వస్త్రాలనే వాడే గాంధేయవాదులు ఉన్నారంటే 'స్వదేశీ' నినాదం ఎంత ప్రభావం చూపించిందో అర్థం చేసుకోవచ్చు. కానీ, ఈ 21వ శతాబ్దంలో విదేశీ వస్తువుల్ని బహిష్కరించడం అంత సులువు కాదు. దీనికి అనేక కారణాలున్నాయి. అందులో దేశాల మధ్య సంబంధాలు ముఖ్యమైనవి. మనం దిగుమతుల్ని నిషేధిస్తే ఆ ప్రభావం మన ఎగుమతులపై కూడా పడుతుంది. అలాగే ప్రజలు కూడా ధర తక్కువ ఉండి, మంచి క్వాలిటీ ఉన్నవాటినే కొనడానికి ఇష్టపడతారు. అయితే, గాంధీ చెప్పిన స్వదేశీ సిద్ధాంతంపై ఈ మధ్యే మన దేశం మళ్లీ దృష్టి పెట్టింది. అందులో భాగంగా తెచ్చిందే 'మేకిన్ ఇండియా' పథకం. ఈ స్కీమ్కు మూలం గాంధీజీ చెప్పిన 'స్వదేశీ' నినాదమే.

## లైఫ్ స్టైల్..

ఇప్పటి టెక్నాలజీ యుగంలో ఆరోగ్యం బాగుండడం ఎంతో అవసరం. ఏదైనా రోగం వచ్చినప్పుడు డాక్టర్ దగ్గరికో, డైటీషియన్ వద్దకో వెళ్లినప్పుడు వాళ్లు చెప్పేమాట.. మంచి పోషకాలు ఉన్న నేచురల్ ఫుడ్ తినమని. ఇదే విషయాన్ని గాంధీజీ ఎప్పుడో చెప్పారు. ఆరోగ్యంగా ఉండాలంటే పండ్లతోపాటు పచ్చి కూరగాయలు తినమన్నారు. అలాగే చిరుధాన్యాలు.. అంటే సజ్జలు, జొన్నలు, రాగులు వంటి వాటిని ఎక్కువగా తీసుకోమన్నారు.




(ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి)

పల్లెల్లో ఎన్నికల చర్చలు ఊపందుకున్నాయి. గ్రామ రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. స్థానిక, పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రముఖులు పల్లె పెద్దలకు గాలం వేసే ప్లాన్లు చేస్తున్నారు. కుల సంఘాల నేతలను మచ్చిక చేసుకునే యత్నాలకు ఉపక్రమిస్తున్నారు. గ్రామాల్లో ఉండే ఆయా సామాజికవర్గాల కుల పెద్దలతో మాటామంతి జరిపేందుకు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. రహస్య ప్రాంతాల్లో సమీక్షలు, సమాలోచనలు చేస్తూ కుల సంఘాలకు గాలం వేసే పనిలో నిమగ్నమయ్యారు. అందుకోసం పల్లెల్లో ఉండే పలుకుబడి గల వ్యక్తులను పిలిపించుకుంటూ పంచాయతీ, స్థానిక ఎన్నికలపై చర్చించుకుంటున్నారు. పంచాయతీ ఎన్నికలకు ఆయా కుల, సామాజిక వర్గాల ఓట్లు తమ వైపు ఉండేలా చూడాలంటూ కుల సంఘాల అధ్యక్ష కార్యదర్శులను వేడుకుంటున్నారు. అందుకు కావాల్సిన తాయిలాలు అందించేందుకు బేరసారాలు కుదురుచుకుంటున్నారు. సంఘాలకు కావలసిన సామగ్రితో పాటు ఓటర్లకు ఇవ్వాల్సిన ఇతరాత్రా అంశాలపై కూడా చర్చించుకునే పనిలో బిజీగా ఉంటున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా జెడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికలతో పాటు పంచాయతీ ఎన్నికలు కూడా జరగబోతున్న విషయం విధితమే. పంచాయతీపై పట్టు సాధించేందుకు అధికార పక్షంతో పాటు ప్రతిపక్ష పార్టీలు సైతం సవాల్‌గా తీసుకుంటున్నాయి. అధికార కాంగ్రెస్ పార్టీ నేతలు ఆయా గ్రామాల వారిగా రాజకీయాలకు ప్రాతినిధ్యం వహించే వ్యక్తులను పిలిపించుకుంటూ గ్రామంలో ఉన్న వాతావరణ పరిస్థితులపై సమీక్షిస్తున్నారు. అధికార పార్టీపై ప్రజలు సానుకూలంగా ఉన్నారా? లేదా? అన్న విషయంపై ఆరా తీస్తున్నారు. ప్రభుత్వ పాలనా తీరుపై రైతుల్లో ఏ విధమైన వాతావరణం ఉందన్న అంశాన్ని కూడా చర్చకు తీసుకువస్తున్నారు. ప్రతికూల పరిస్థితులు ఉంటే అనుకూల వాతావరణ కల్పనకు కృషి చేయాలంటూ పల్లె పెద్దలు, కుల సంఘాల నాయకులపై బాధ్యతను మోపే ప్రక్రియకు రంగం సిద్ధం చేస్తున్నారు. అధికార పక్షానికి ఉనికి లేకుండా గ్రామ గ్రామాన గులాబీ జెండాలు ఎగరవేయాలన్నా లక్ష్యంతో ముందడుగు వేస్తున్నారు. ఈ మేరకు మాజీ ఎమ్మెల్యేలతో పాటు గులాబీ ద్వితీయ శ్రేణి నాయకులు కూడా పల్లె పెద్దలపై దృష్టి సారించారు. వ్యూహాత్మక ధోరణితో వారిని తమ వైపు తిప్పుకొని ఆయా కుల సంఘాల ఓట్లను రాబట్టుకునే యత్నం చేస్తున్నారు. ఆయా పంచాయతీల వారీగా ఉన్న కుల పెద్దల పరిచయాలను పరిగణంలోకి తీసుకుంటూ వారితో రహస్య మంతనాలు సాగించేలా ఏర్పాటు చేస్తున్నారు. జరగబోయే ఎన్నికల్లో అత్యధిక పంచాయతీ స్థానాలు అధికారం పక్షం వైపు ఉండేలా నాయకులు ఎక్కడ కూడా నిర్లక్ష్యం వహించకుండా తమదైన శైలిలో గెలుపు అవకాశాలను రాబట్టుకునే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలంటు పిలుపునిస్తున్నారు.

- పల్లె పెద్దలకు ప్రముఖుల గాలం
- మద్దతు ఇవ్వాలంటూ మాలిష్
- కుల పెద్దలతో ఆశావహుల 'మాటమంతీ'
- ఊపందుకున్న 'పంచాయతీ' విందులు...
- మాటామంతీ, వ్యూహ ప్రతివ్యూహాలు అక్కడే..
- ఆర్థికపరమైన అంశాల చుట్టూనే ఎత్తుగడలు
- సామాజిక వర్గాల వారీగా పైఎత్తులకు సిద్ధం
- పండుగే అసలైన వేదిక.. ప్రత్యేక ఏర్పాట్లు

*'రండి మాట్లాడుకుందాం ఇక సమయంలేదు. ఇప్పటికిప్పుడే అన్నీ మాట్లాడుకుంటే తప్ప సవ్యంగా ఒడ్డెక్కలేం. చేతిలో సరుకు తక్కువగానే ఉంది. ఏది కావాలో, ఏది వద్దో మీసాయమూ కావాల్సిందే. పండుగ పూట కాబట్టి మనం ఎక్కడ కూర్చుని మాట్లాడుకున్నా ఎవరికీ అనుమానమే రాదు'. 'పండుగకు అందరూ రండి.. మన టీమ్‌ను కూడా తీసుకురండి. అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం. చెరువు గట్టో, గెస్ట్‌హౌస్ కానేకాదు. ఈ రెండు రోజులు ఓ ఇంట్లోనే మీ బస. అన్నీ అక్కడే. సీరియస్‌గా మాట్లాడుకోవాల్సినవి ఉన్నాయి.. పార్టీపరంగా కొన్ని అనుమానాలు తీర్చుకోవాల్సి ఉంది. అన్నిటికంటే మించి ఈసారికి మీరు సర్దుబాటు చేయాల్సిందే. మనస్సు విప్పి మాట్లాడుకుందాం'. 'జెండాలకేం పని. ఎన్నికలు వచ్చాయంటే అందరూ చుట్టాలే. పార్టీపరంగా అవసరమేలేదు. మనం మిత్రులుం కాబట్టి ఒకరినొకళ్లు చూసుకుని మాటామంతీ పంచుకోవాలి. ఇప్పుడున్న పరిస్థితులన్నీ అడ్డగోలుగా ఉన్నాయి. రాజకీయమంటే అందరికీ డబ్బే కావాలి. బంధువులైతే ఎప్పుడో చేతులెత్తేశారు. ఇక స్నేహితులుగా మీలాంటి వాళ్ళ మీదే ఆశలు'. అంటూ స్థానిక, పంచాయతీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రముఖులు పల్లె పెద్దలకు గాలం వేసే ప్లాన్లు చేస్తున్నారు.*

**మొదలైన 'పంచాయతీ' విందులు...**

స్థానిక, పంచాయతీ ఎన్నికల వాతావరణం అప్పుడే వేడెక్కుతోంది. పంచాయతీ ఎన్నికల్లో బరిలోకి దిగే వ్యక్తులు ఆయా గ్రామాల పెద్దలకు, కుల సంఘాల నాయకులకు గాలం వేసే పనిలో నిమగ్నమయ్యారు. పల్లె నుండి రహస్యంగా పట్నానికి పిలిపించుకొని విందులు ఏర్పాటు చేసే ప్రక్రియకు శ్రీకారం చుడుతున్నారు. ఈసారి ఎలాగైనా సామాజిక వర్గాల వారీగా ఓట్లను తమకు అందించేలా చూడాలంటూ వేడుకుంటున్నారు. ఒకరిపై ఒకరు పోటీపడుతూ విందులు ఏర్పాటు చేసే సీన్ ఏర్పడుతోంది. రిజర్వేషన్ల కారణంగా ఆశించిన వారికి అవకాశం లేకపోవడంతో కొత్తవారు బరిలోకి దిగే పరిస్థితి ఉండడం వల్ల పల్లె రాజకీయం రక్తి కట్టిస్తోంది. పల్లెల్లో జరగాల్సిన మంతనాలు పట్టణానికి పాకాయి. రెస్టారెంట్లు, లాడ్జిలు, అతిథి గృహాలు, పరివాహక ప్రాంతాలు, రహస్య ప్రదేశాలలో విందుల మాట మంత్రి జోరుగా నడుస్తోంది. ఏదేమైనా ఈసారి జరగబోయే 'స్థానికం' ఎవరికి అనుకూలంగా ఉంటుందో వేచి చూడాల్సిందే.

## మండల ఇంచార్జీల నియామకం

**ఆదిలాబాద్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో రానున్న స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థుల ఎంపికపై జిల్లా అసెంబ్లీ ఇంచార్జీ కంది శ్రీనివాస్ రెడ్డి కార్యచరణ సిద్ధం చేశారు. బుధవారం తన క్యాంపు కార్యాలయంలో ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఎన్నికల్లో గెలుపు సామర్థ్యం ఉన్న అభ్యర్థుల ఎంపిక కోసం ఆశావహుల జాబితాను సిద్ధం చేయడానికి మండలాల వారీగా ఇంచార్జీలను నియమించారు.





## తనిఖీలో పట్టుబడిన నగదు

**దిలావర్‌పూర్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**

దిలావర్‌పూర్ మండలంలో నిర్మల్ బైంసా జాతీయ రహదారిపై దిలావర్పూర్ టోల్ ప్లాజా వద్ద దిలవర్పూర్ ఎస్సై పి.రవీందర్ స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలు లో ఉన్నందున వాహన తనిఖీలు చేపట్టారు. వాహన తనిఖీలలో సరైన పత్రాలు లేని మూడు లక్షల 50 వేల రూపాయలు పట్టుబడింది. బైంసా ప్రాంతానికి చెందిన ఠాకూర్ తరుణ్ సింగ్ అనే వ్యక్తి బైంసా నుండి నిర్మల్ వైపు ద్విచక్ర వాహనంపై బయలుదేరుతున్నాడు. పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయగా డబ్బులతో పట్టుపడ్డాడు. తనిఖీలలో దొరికిన డబ్బును, ద్విచక్ర వాహనాన్ని పోలీస్ స్టేషన్ తరలించారు.

## మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి పూజలు

**సారంగాపూర్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**

సారంగాపూర్ మండలంలోని వివిధ గ్రామాల్లో దుర్గామాత మండపాల వద్ద మాజీ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి బుధవారం పూజలు నిర్వహించారు. ఉత్సవాలను వైభవంగా నిర్మించుకోవాలని భక్తులకు సూచించారు. నిర్మల్ పట్టణంలో దసరా ఉత్సవ ఏర్పాట్లను ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పరిశీలించారు. బంగల్‌పేట్ ఆలయంలో పూజలు నిర్వహించారు.

## దుబాయ్‌లో భైంసా వాసి మృతి

**ముథోల్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**

ఉపాధి నిమిత్తం దుబాయ్ వెళ్లిన భైంసా వాసి అక్కడ గుర్తు తెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని సంతోష్‌మాత నగర్‌కు చెందిన తుమ్మల శ్రీనివాస్(35) నెల క్రితం దుబాయ్‌కి వెళ్లాడు. అక్కడకు వెళ్లిన కొద్దిరోజులకే మతిస్థిమితం కోల్పోయి రోడ్లపై తిరిగాడు. గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో తీవ్రంగా గాయాలపాలై చికిత్స పొందుతూ మృతి చెందాడు. కాగా మృతదేహాన్ని స్వస్థలానికి రప్పించాలని ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీని కుటుంబ సభ్యులు సంప్రదించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు.



### ఎట్టకేలకు ఉట్నూర్

## పంచాయతీలో ఎన్నికలు

**ఉట్నూర్, సెప్టెంబర్ 30 (ప్రభాత సమాచారం)**

గత కొన్నేళ్లుగా ఉట్నూర్ పంచాయతీకి ఎన్నికలు జరగలేదు. ఈసారి ఉట్నూర్ ఎన్నికలు జరగనున్నాయి. అప్పటి ప్రభుత్వం ఉట్నూర్ మేజర్ పంచాయతీని మున్సిపాలిటీగా అప్ గ్రేడ్ చేసేందుకు సన్నద్ధం కాగా.. గిరిజనుల సమస్యలపై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లగా మున్సిపాలిటీగా ఏర్పాటు విషయంలో వెనుకడుగు వేసింది. 2019లో ఉట్నూర్ పంచాయతీకి సర్పంచ్ ఎన్నికలు నిలిచిపోయాయి. అప్పటి నుంచి ప్రత్యేక అధికారి పాలనలో సాగింది. ఈసారి ఉట్నూరులో పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోటీదారుల్లో జోష్ పెరిగింది. ఆయా పార్టీల నాయకులు మేజర్ జీపీపై దృష్టి సారించాయి. బలమైన అభ్యర్థులను నిలబెట్టేందుకు ఆయా పార్టీల నాయకులతో సమావేశాలు సైతం నిర్వహించనున్నారు.

### రిమ్స్‌లో రెండో విడత

## ఎంబీబీఎస్ ప్రవేశాలు ప్రారంభం


**ఆదిలాబాద్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ రిమ్స్ వైద్య కళాశాలలో రాష్ట్ర కోటాలో 2వ విడత ఎంబీబీఎస్ ప్రవేశాలు ప్రారంభమయ్యాయి. 2025- 26 సంవత్సరానికి మొదటి విడతలో 81 సీట్లు కేటాయించగా అవన్ని భర్తీ అయ్యాయి.వీరిలో 59 మంది మళ్లీ ఇతర వైద్య కళాశాలలకు వెళ్లిపోయారు. 2వ విడతలో ప్రభుత్వం 104 సీట్లు కేటాయించింది. చివరి విడత ప్రవేశాలకు 6 తుదిగడువుగా నిర్ణయించారు.

## కవ్వాల్‌లో సఫారీకి సై

**జన్నారం, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**

దట్టమైన కవ్వాల్ అటవీ ప్రాంతంలోని అబ్బురపరిచే ప్రకృతి సోయగాలు, వింతలు విశేషాలను తిలకించే అద్భుత అవకాశం దాదాపు మూడు నెలల తర్వాత పర్యాటకులకు కలిగింది.. పచ్చని చెట్లు, దట్టమైన అడవులు, చెంగు చెంగున ఎగురుతూ పరిగెత్తే వన్యప్రాణులు, స్వచ్ఛ మైన ప్రాణవాయువు.. వీటికి చిరునామా కవ్వాల్ అడవులు. కవ్వాల్ టైగర్ జోన్‌లోని జన్నారం అటవీ డివిజన్లో సఫారీ ప్రయాణంతో పర్యాటకులు నేరుగా అటవీ అందాలను, వన్యప్రాణులను చూసి ఆహ్లాదం పొందుతున్నారు. అటవీశాఖ ప్రతీ సంవత్సరం జూలై నుంచి సెప్టెంబర్ 30 వరకు సఫారీ ప్రయాణానికి అనుమతి నిలిపివేస్తుంది. తిరిగి అక్టో బర్ 1 నుంచి సఫారీ ప్రారంభమవుతుంది. ఈ ఏడాది గత వారం రోజుల వరకు వర్షాలు ఎక్కువగా కురువడంతో సఫారీకి మరికొంత సమయం పడుతుందని అంతా భావించారు. కానీ మూడు రోజులుగా వర్షాలు పడకపోవడంతో బుధవారం నుంచి సఫారీ ప్రయాణానికి అటవీశాఖ అధికారులు అనుతినిచ్చారు.. పర్యాటకులను అడవుల్లోకి తీసుకెళ్లడానికి అటవీశాఖ అధికారులు ఐదు సఫారీలను, పర్యాటక శాఖ అధికారులు రెండు సఫారీలను ఏర్పాటు చేశారు. ఈసారి సఫారీ ధరలు గతం కంటే పెరిగాయి. సోమవారం నుంచి గురువారం వరకు ఆరుగురికి రూ. 3500, అదనపు వ్యక్తులకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. వీకెండ్ రోజుల్లో (శుక్ర,శని,ఆదివారాల్లో) సఫారీ ఆరుగురికి రూ.4000, అదనపు సభ్యుడికిరూ. 500 చొప్పున చెల్లించాలి. కాగా ముందుగానే బుక్ చేసు కోవాల్సి ఉంటుంది. గత మూడు నెలలుగా వన్యప్రాణుల సంరక్షణ దృష్టిలో పెట్టుకుని సఫారీకి అనుమతి ఇవ్వలేదని, జన్నారం ఎఫ్‌డీవో రామ్మోహన్ తెలిపారు. వర్షాలు తగ్గుము ఖం పట్టి, సఫారీ తిరిగే అవకాశం ఉన్నందున ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరిగి ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. పర్యాటకంగా ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేస్తామన్నారు.






## ఫస్ట్ సింగిల్ ప్రోమో వచ్చేస్తోంది..!

మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న లేటెస్ట్ చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు' కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈ సినిమాను దర్శకుడు అనిల్ రావిపూడి డైరెక్షన్‌లో తెరకెక్కుతుండటంతో ఈ మూవీ బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తుందా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.ఇక దసరా పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ చిత్రం నుంచి మెగా అప్డేట్స్ రానున్నట్లు ఇప్పటికే చిత్ర యూనిట్ వెల్లడించింది. అయితే, ఈ చిత్రంలో హీరోయిన్‌గా నయనతార ఫస్ట్ లుక్‌ను రివీల్ చేసిన మేకర్స్ తాజాగా మరో అప్డేట్ కూడా ఇచ్చారు. ఈ చిత్రానికి సంబంధించిన ఆల్బమ్‌ను త్వరిలో రిలీజ్ చేస్తున్నట్లు తెలిపిన చిత్ర యూనిట్, ఈ మూవీలోని ఫస్ట్ సింగిల్ సాంగ్ ప్రోమోను అక్టోబర్ 2న రిలీజ్ చేస్తున్నట్లు తెలిపారు..ఈ సాంగ్‌లో మెగా క్లాస్, మెగా స్వాగ్, మెగా విక్టరీ అభిమానులను అలరించేందుకు రెడీగా ఉందని మేకర్స్ చెబుతున్నారు.ఇక ఈ సినిమాకు భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తుండగా సాహు గారపాటి, సుస్మిత కొణిదెల ప్రొడ్యూస్ చేస్తున్నారు.

## 4 గంటలకు మించి నిద్ర పోలేను..

నిద్ర పోవడం కోసం రోజు కష్టపడతానని అగ్ర కథానాయకుడు అజిత్ కుమార్ తెలిపారు. అతికష్టం మీద రోజుకు 4 గంటలు నిద్ర పోతానన్నారు. స్లీపింగ్ డిజార్డర్ ఉందని అందుకే తనకు నిద్ర రాదన్నారు. హీరోగా, ప్రొఫెషనల్ రేసర్‌గా రికార్డులు సృష్టించే అజిత్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో తనకు సంబంధించిన కొన్ని విషయాలు పంచుకున్నారు. సోషల్ మీడియా గురించి మాట్లాడారు. అద్భుతాలు చేయడానికి సోషల్ మీడియా గొప్ప సాధనమన్నారు. దానినుంచి ఎన్నో విషయాలు నేర్చుకోవచ్చని తెలిపారు"అంతర్జాతీయ ప్రేక్షకులు కూడా భారతీయ సినిమాలు, సిరీస్‌లు చూడడం ప్రారంభించాలని కోరుకుంటున్నా. కొరియన్ డ్రామాలు చూసి కొరియన్ నేర్చుకున్నట్లు నా స్నేహితులు చెప్పారు. నాకూ అలా చూడాలని ఉన్నప్పటికీ సమయం దొరకదు. పైగా నాకు స్లీపింగ్ డిజార్డర్ ఉంది అందువల్ల నిద్ర రావడం చాలా కష్టం. విరామ సమయంలో, ప్రయాణాలు చేసేటప్పుడు నిద్ర పోవడానికి ప్రయత్నిస్తుంటాను. ఎంత కష్టపడినప్పటికీ రోజులో 4 గంటలకు మించి నిద్ర పోలేను'' అని అజిత్ తెలిపారు.



## బన్నీ సినిమాలో సమంత



టాలీవుడ్ ఇండస్ట్రీలో చాలామంది హీరోయిన్లు ఉన్న సంగతి తెలిసిందే. కానీ.. హీరోయిన్ సమంత గురించి ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. ఏం మాయ చేసావే సినిమాతో తెలుగు ప్రేక్షకులకు దగ్గరైన హీరోయిన్ సమంత... ఇప్పటికి కూడా ఇండస్ట్రీని వెళ్తున్నారు. మధ్యలో అక్కినేని నాగచైతన్య తో పెళ్లి ఆ తర్వాత విడాకులు తీసుకుంటూ తీసుకున్నప్పటికీ.. సమంత క్రేజ్ ఎక్కడ కూడా తగ్గలేదు. విడాకులు అనంతరం పుష్ప సినిమాలో ఐటమ్ సాంగ్ చేసి జనాలందరికీ దగ్గర అయింది. అలాంటి హీరోయిన్ సమంత ఇటీవల నిర్మాతగా అవతారం కూడా ఎత్తింది. ఇక ఇప్పుడు హీరోయిన్ సమంతకు మరో స్పెషల్ రోల్ వచ్చిందట. అట్లీ అలాగే అల్లు అర్జున్ చేస్తున్న AA22 సినిమాలో.. హీరోయిన్ సమంతకు స్పెషల్ రోల్ రాబోతున్నట్లు తెలుస్తోంది. ఓ స్పెషల్ రోల్ కోసం సమంతాను ఫిక్స్ చేసిందట చిత్ర బృందం. ఈ మేరకు సమంతతో కూడా చర్చలు జరిగినట్లు చెబుతున్నారు. దాదాపు మూడు కోట్ల రెమ్యూనరేషన్ తీసుకొని ఈ రోల్ చేసేందుకు సమంత కూడా నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం అందుతోంది. ఇందులో ఎంత మేరకు వాస్తవం ఉందో తెలియాల్సి ఉంది.



## 'కాంతార 1' షోస్ నిలిపివేత!


ప్రస్తుతం మంచి బజ్ నడుమ పాన్ ఇండియా లెవెల్లో ఆడియెన్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్న చిత్రాల్లో కన్నడ నుంచి వస్తున్న అవైటెడ్ ప్రీక్వెల్ చిత్రం కాంతార 1 కూడా ఒకటి. దర్శకుడు, హీరో రిషబ్ శెట్టి తెరకెక్కించిన ఈ సినిమా రేపు అక్టోబర్ 2న గ్రాండ్ గా రిలీజ్ కి రాబోతుంది. కానీ ఒకరోజు ముందే అంటే అక్టోబర్ 1న యూఎస్ మార్కెట్ లో ప్రీమియర్స్ ఎలాగో పడనున్నాయని తెలిసిందే.కానీ ఇపుడు అక్కడ షోస్ రద్దయినట్టు తెలుస్తుంది. నార్త్ అమెరికా లోని ఐమ్యాక్స్ వెర్షన్ విషయంలో జాప్యం నెలకొనడంతో అక్కడి ప్రీమియర్ షోస్ ఆగినట్టు కన్ఫర్మ్ చేశారు. అందుకే ఎవరూ ఐమ్యాక్స్ షోస్ కోసం వెయిట్ చెయ్యొద్దు అని ఇతర షోస్ ఉంటే వాటిని చూడాలని రికమెండ్ చేస్తున్నారు. మరి ఎప్పుడు నుంచో ప్లానింగ్ లో ఉన్న ఈ సినిమాకి కూడా కంటెంట్ డెలివరీ సమస్యలు రావడం అనేది గమనార్హం.



# విజయానికి ప్రతీక దసరా..

(ప్రభాత సమాచారం) చెడుపై మంచి సాధించిన సందర్భంగా జరుపుకునే పండుగే విజయదశమి. ఈ రోజును తెలంగాణలో దసరా పండుగగా వైభవంగా జరుపుకుంటారు. యేటా ఆశ్వీయుజ మాసంలో ఈ పండుగ వస్తోంది. దేవతలు, రాక్షసులు అమృతం కోసం పాల సముద్రాన్ని మదించినప్పుడు అమృతం సిద్ధించిందట. అది ఈ విజయ దశమి రోజే అని పురాణాలు చెబుతున్నాయి. దశమి రోజున రాముడు రావణుడిపై గెలిచిన సందర్భం కావడంతో చాలా చోట్ల రావణ వధ కార్యక్రమాన్ని కూడా పెద్ద ఎత్తున చేస్తుంటారు. అలాగే జమ్మి చెట్టుకు పూజ చేయడం కూడా ఆచారంగా వస్తోంది. జగన్మాత అయిన దుర్గా దేవి, మహిషాసురుడనే రాక్షసుడితో తొమ్మిది రాత్రులు యుద్ధం చేసి అతడిని వధించి విజయాన్ని పొందిన సందర్భం లో పదో రోజు ప్రజలంతా సంతోషంతో పండుగ జరుపుకున్నారట. అందుకే అమ్మవారిని చివరి రోజు మహిషాసురమర్దని అవతారంలో అలంకరణ చేసి భక్తులకు దర్శనం కల్పిస్తారు. అనంతరం విగ్రహాలను నిమజ్జనం చేస్తుంటారు.

- చెడుపై మంచి సాధించిన విజయానికి సూచిక
- పలకరించనున్న పాలపిట్ట
- పూజలకు సిద్ధమైన ప్రజలు
- గ్రామాల్లో రావణాసుర వధకు ఏర్పాట్లు



## మహిషాసురుడి వధ

మహిషాసురుడు బ్రహ్మదేవుడి కోసం ఘోర తపస్సు చేయగా, మెచ్చి ప్రత్యక్షమై ఏం వరం కావాలో కోరుకోమంటాడు. చావు లేని వరం కావాలని కోరగా పుట్టిన ప్రతీ ప్రాణికి మరణం తప్పదని బ్రహ్మ చెబుతాడు. అయితే చావు స్త్రీ తోనే ఉంటుందని మహిషాసురుడికి చెబుతాడు. ఒక స్త్రీ నన్నేం చేయగలదనే గర్వంతో ఆయన అందర్నీ చిత్రహింసలు పెడుతుంటాడు. యుద్ధాలు చేసి రాజ్యాలను ఆక్రమించుకుంటున్న అతడు.. స్వర్గం లోకంపై యుద్ధం చేసి ఇంద్రుడిని ఓడిస్తాడు. దీంతో ఇంద్రుడు త్రిమూర్తులకు మొరపెట్టుకుంటాడు. త్రిమూ ర్తులు సైతం మహిషాసురుడిని ఆగ్రహిస్తారు. కోపంలోని త్రిమూర్తుల తేజస్సుతో ఒక స్త్రీ జన్మిస్తుంది. శివ తేజస్సుతో ఆగ్రహం, విష్ణు తేజస్సు బాహువులుగా, బ్ర హ్మ తేజాన్ని పాదములుగా కలిగిన మంగళమూర్తిగా అవతరిస్తోంది. 18 బాహువులతో జన్మించిన స్త్రీకి శివుడు తన త్రిశూలాన్ని ఇస్తాడు. విష్ణువు చక్రాన్ని, బ్రహ్మ అక్షమాలను, ఇంద్రుడు వజ్రా యుధాన్ని, యమ ధర్మరాజు తన పాశము, కమండలం ఇస్తారు. హిమవంతుడు సింహాన్ని వాహ నంగా ఇస్తారు. ఇలా సర్వదేవతలు ఇచ్చిన అత్యంత శక్తివంతమైన ఆయుధాలతో మహిషాసురుని సై న్యంతో తలపడి భీకరమైన యుద్ధం చేస్తోంది. మహిషాసురుని తరపున యుద్ధానికి వచ్చిన యోధాను యోధులను అమ్మ వారు వధించింది. అత్యంత శక్తివంతుడైన మహిషాసురునితో అమ్మవారు యుద్ధం చేస్తోంది. దేవితో తలపడిన అసు రుడు మహిషి (దున్నపోతు) రూపము, సింహ రూపము, మానవ రూపంతో తొమ్మిది రోజులు భీకర పోరాటం కొనసాగింది. పదో రోజు మహిషి రూపంలోనే మహిషాసురుడు అమ్మవారి చేతిలో చనిపోతాడు. మహిషాసురుడుని సంహరించి న రోజునే దసరాగా, విజయదశమిగా మనమందరం జరుపుకుంటారు. మహిషాసురి డిని వధించింది కాబట్టి అమ్మవారు మహిషాసుర మర్ధినిగా పూజలందుకుంటోంది.

## జమ్మికి ప్రత్యేక పూజలు

విజయదశమి పర్వదినాన జమ్మి చెట్టును పూజిం చడం సంప్రదాయంగా వస్తోంది. అయితే దసరా రోజు జమ్మిని ఎందుకు పూజిస్తారనే విషయమై పు రాణాల్లో అనేక గాథలు ఉన్నాయి. రుగ్వేదకాలం నుం చే జమ్మి ప్రస్తావన ఉంటుందని పెద్దలు చెబుతుంటా రు. అజ్ఞాతవాసానికి వెళ్లేటప్పుడు పాండవులు వారి ఆయుధాలను, వస్త్రాలను జమ్మిచెట్టు తొర్రలో దాచిపెడతారు. పదమూడేళ్ల అజ్ఞాతవాసం పూర్తి అవగానే ఆయుధాలను, వస్త్రాలను కిందికి దించి శమీ వృక్షాన్ని అపరాజిత దేవి రూపంగా పూజించి ఆశీస్సులు పొం ది కౌరవులపై విజయం సాధించారట. శ్రీ రాముడు కూడా రావణునిపై యుద్ధం చేసి విజయదశమినాడు విజయం సాధించిన శమీ వృక్షాన్ని పూజించినట్లు పురాణాలు చెబుతున్నాయి. దసరా రోజు సాయంత్రం "శమీ శమయతే పాపం శమీ శత్రు వినాశనీ అర్జునస్య ధనుర్ధారీ రామస్య ప్రియదర్శనం" అనే శ్లోకాన్ని చదువుతూ జమ్మి చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేస్తారు. ఇలా చేయడం వల్ల అమ్మవారి అనుగ్రహం లభిస్తుందని, శని దోషాలు పోతాయని ప్రజలు న మ్ముతారు. పూజలు ముగిసిన తరువాత ఇళ్లకు తిరిగి వెళుతూ జమ్మి ఆకులను తీసుకువెళతారు. జమ్మి ఆకులను బంగారం అని చెప్పి ఇంట్లో వాళ్లకు, స్నేహితులకు అందిస్తుంటారు. పెద్దలకు అందజేసి వారి ఆశీస్సులు తీసుకుంటారు.





## ఆయుధ పూజ..

దసరా ఉత్సవాల్లో అతి ముఖ్యమైనది ఆయుధపూజ. విజయదశమికి ముందురోజు వచ్చే మహార్నవమి రోజు ఈ పూజ చేస్తారు. 'ఆయుధ పూజ అనేది చెడుపై మంచి సాధించిన విజయాన్ని, దుర్గాదేవి మహిషాసురుడనే రాక్షసుడిని సంహరించిన వేడుకగా' జరుపుకుంటారు. ఆయుధ పూజను 'అస్త్ర పూజ' అని కూడా అంటారు. ప్రజలు వారు ఉపయోగించే ఉపకరణాలు, ఆయుధాలు, యంత్రాలు మొదలైన వాటిని పూజిస్తారు

## దసరా రోజు ఇలా

విజయ దశమి రోజు ఉదయాన్నే లేచి తలా స్నానాలు చేసి, కొత్త బట్టలు ధరించి, మామిడి ఆకు, పూలతో తోరణాలను కట్టి ఇల్లును అలంకరిస్తారు. పిండి వంటలు వండుకుని బంధు మిత్రులతో కలిసి పంచుకుంటారు. సాయంకాలం అమ్మవారికి, జమ్మి చెట్టుకు పూజలు నిర్వహించి బంధుమిత్రులతో జమ్మి ఆకులను మార్చుకుం టారు. ఇలా ఆరోజు ఎంతో ఆనందంగా కుటుంబంతా కలిసి ఈ విజయ దశమి జరుపుకుంటారు. కొన్ని ప్రాంతాల వాళ్లు అయితే రావణాసురుని వధకి గుర్తుగా ఆనందోత్సవాలతో రావణుడి దిష్టి బొమ్మను దహనం చేయటం, పటాకులు వంటివి కాల్చి సంబురాలు చేసుకుంటారు.

## పది తలలు అంటే..

రాక్షస రాజు రావణుడిపై శ్రీరాముడు సాధించిన విజయాన్ని గుర్తుచేసుకోవడానికి దసరా జరుపుకుంటారు. రావణుడిని దశానన్ అని కూడా పిలుస్తారు, అంటే 10 తలలు ఉన్నవాడు. ప్రతి తల, నమ్మకం ప్రకారం, ఒక ప్రత్యేక గుణాన్ని హైలైట్ చేస్తుంది: మద (అహంకారం), ఘృణ (ద్వేషం), కామ (కామం), భయే (భయం), మోహ (అటాచ్‌మెంట్), క్రోధ (కోపం), అహంకార్ (అహం), లోభ (దురాశ). ), జడ్డాటా (అవగాహన), మరియు ఇర్ష్య (అసూయ).

## పాలపిట్ట ప్రత్యేకత

తెలంగాణ రాష్ట్ర పక్షి అయిన పాలపిట్టను శుభాలకు, విజయాలకు చిహ్నంగా భావిస్తారు. దసరా రోజున పాలపిట్టను చూడటాన్ని ప్రజలు ఎంతో అదృష్టంగా, శుభ సూచకంగా భావిస్తారు. దసరా పండుగ రోజున పాలపిట్టను చూడటం అనాదిగా వస్తోంది. అయితే సాదారణంగా ఎప్పుడో గానీ కనిపించని ఈ అరుదైన పక్షి.. దసరా రోజు దర్శనమివ్వడం ప్రత్యేకత. పూర్వం పాండవులు అరణ్య వాసాన్ని ముగించుకుని రాజ్యానికి తిరిగి వస్తుండగా పాలపిట్ట కనపడిందట. ఆనాటి నుంచి పాండవులకు అన్నీ విజయాలే సిద్ధించాయని చెబుతుంటారు. అప్పటి నుంచి విజయదశమి రోజున మగవాళ్లు అడవికి వెళ్లి పాలపిట్టను చూడడం సంప్రదాయంగా వస్తుందని పెద్దలు చెబుతుంటారు. పాలపిట్ట నీలం, పసుపు రంగుల కలబోతలో ఉండి, చూడటానికి ఎంతో అందంగా ఉంటుంది. అయితే.. అడవులతో పాటు ఇప్పుడు పాలపిట్ట జాడ కూడా కనుమరుగవుతోంది. ఊళ్లలో అక్కడక్కడా ఒకటి అరా కనిపిస్తున్నా.. నగర శివార్లలో మాత్రం పూర్తిగా కనుమరుగైపోయిందని చెప్పవచ్చు.








# బాసరలో వైభవంగా నవరాత్రి ఉత్సవాలు

## సరస్వతీ దేవి అవతారంలో అమ్మవారి దర్శనం - వేద మంత్రోచ్ఛారణతో పూర్ణాహుతి

**ముథోల్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**

నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో శరదీయ నవరాత్రి ఉత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. పదవరోజు అమ్మవారు నిజరూప శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారు జామునయాగ మండపంలో ఆలయ స్థానాచార్యులు ప్రవీణ్ పాటక్, ప్రధాన అర్చకులు సంజీవ్ పూజారి ఆధ్వర్యంలో వేద పండితుల వేదమంత్రోచ్చారణలతో పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం శ్రీ జ్ఞాన సరస్వతి, శ్రీ మహాకాళి , శ్రీ మహాలక్ష్మి అమ్మవార్లకు మహా అభిషేకం చేసి విగ్నేశ్వర పూజ, క్షేత్ర పూజ నిర్వహించి, మాహా హారతి చేశారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు ఆలయంలోని అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ సన్నిధిలోని అక్షరాబ్యాస మండపంలో భక్తులు చిన్నారులకు అక్షరాబ్యాస పూజలు జరిపించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉత్సవాలలో మొదటి రోజు అమ్మవార్లకు అభిషేకం చేసిన తర్వాత ఉత్సవాలలో చివరి రోజు ముగ్గురి అమ్మవార్లకు అభిషేకం నిర్వహించడం ఆనవాయితీ. దీంతో ఆలయంలోని అమ్మవారి ముఖానికి అలంకరించిన బండారి (పసుపు), మహంకాళి అమ్మవారి మెడలో వేసిన నిమ్మకాయల కొరకు భక్తులు బారులు తీరారు. భక్తుల రద్దీకి అనుగుణంగా అధికారులు చర్యలు చేపట్టారు.


**ఈఓను సన్మానించిన వ్యాపారులు...**

దేవీ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ధర్మాబాద్‌కు చెందిన వ్యాపార వార్తల సంఘం ఆధ్వర్యంలో ఈవో అంజనీ దేవిని సన్మానించారు. తొమ్మిది రోజులపాటు అమ్మవారి దర్శనానికి విచ్చేసిన భక్తులకు వర్తక వ్యాపార సంఘం ఆధ్వర్యంలో ఉచిత ప్రసాద వితరణ చేపట్టారు. అక్ష రాభ్యాస మండపంలో ఆలయ అర్చకులు చిన్నారులకు వేద మంత్రో చ్ఛరనతో అక్షరస్వీకార పూజను ఘనంగా నిర్వహిస్తున్నారు. అమ్మవారి దర్శనానికి తెలంగాణతో పాటు వివిధ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా పటిష్ట బందోబస్తును పోలీసులు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా గోదావరి ఉధృతి కొద్దిగా తగ్గింది.

# సీఎంను కలిసిన ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**ఉట్నూర్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**

సీఎం రేవంత్ రెడ్డిని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ బుదవారం హైదరాబాద్‌లో కలసి వినతి పత్రం అందజేశారు. కొమురం భీమ్ వర్ధంతి ఈ నెల 7న కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలోనీ కేరమేరి మండలం జోడేఘాట్ గ్రామంలో ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని సీఎంకు ఎమ్మెల్యే వివరించారు. ఆదివాసీ గిరిజన సంక్షేమం కోసం కొమరం భీమ్ చేసిన పోరాటం చరిత్రాత్మకమని.. అలాంటి మహనీయుని పోరాట పటిమ భవిష్యత్ తరాలకు ఆదర్శమని ఎమ్మెల్యే తెలిపారు. వర్ధంతి సమావేశాల కొరకు షెడ్ నిర్మాణం, జాతీయ రహదారిపై 6 కిమీల రోడ్డు అనుమతుల కోసం సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులకు ఆదేశాలు ఇచ్చినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఖానాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి కోసం 15 కోట్లు రూపాయలు, ఐటిడిఏ భవన నిర్మాణనికి 15 కోట్లు రూపాయలు నిధులు మంజూరు చేసినందుకు సీఎంకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వర్ధంతికి సీఎం రేవంత్ రెడ్డిని ముఖ్యఅతిథిగా రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమరం భీమ్ మనువడు కుమ్రం సోనేరావ్, జైనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వనాథ్, భీమ్ హుస్తవ కమిటీ చైర్మన్ కుంరం లాల్షావ్, మాజీ ఎంపీపీ మిధునం పాల్గొన్నారు.




విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY

# ఎస్పీ కార్యాలయంలో ఆయుధ పూజ

**నిర్మల్, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**

దసరా అందరికి విజయాలు చేకూర్చాలని నిర్మల్ జిల్లా ఎస్పీ జానకీ షర్మిల అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ముందస్తుగా విజయదశమి సందర్భంగా ఎస్పీ దుర్గా దేవికి పూజలు చేసిన అనంతరం ఆయుధపూజ, వాహనపూజలు చేసి జంబిచెట్టుకు పూజలు చేశారు. విజయదశమి సుఖసంతోషాలు కలిగించాలంటూ జిల్లా ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ ప్రజలకు చేరువుగా నిలిచి రక్షణ చర్యలు తీసుకుంటుంది ఈ సందర్భంగా ఎస్పీ జానకీ షర్మిల స్పష్టం చేశారు.



## ఎన్నికల కోడ్ నేపధ్యంలో తనిఖీలు

# రూ.2.58 లక్షల నగదు పట్టివేత



**కాసిపేట, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల జిల్లా కాసిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సోమగూడెం వద్ద సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న రూ. 2,58,000 నగదును సీజ్ చేసినట్లు కాసిపేట ఎస్సై ఆంజనేయులు తెలిపారు. మహారాష్ట్రకు చెందిన కోట దివాకర్, శివాజీ అనే ఇద్దరు ట్రాలీలో మంచిర్యాల నుంచి మహా రాష్ట్రకు నగదుతో వెళ్తుండగా పట్టుకున్నారు. సరైన పత్రాలు లేకుండా నగదు తరలిస్తుండడంతో ఎన్నికల కోడ్ నేపధ్యంలో సీజ్ చేసినట్లు వెల్లడించారు.

# అడవిలో అరుదైన నక్షత్ర తాబేలు

**వేమనపల్లి, అక్టోబర్ 1 (ప్రభాత సమాచారం)**

మండలంలోని నీల్వాయి అటవీ ప్రాంతంలో ప్రధాన రహదారిపై నీల్వాయి రేంజ్ అధికారి హాఫీజొద్దీన్, డిప్యూటి రేంజ్ అధికారి ప్రమోద్కుమార్కు అరుదైన నక్షత్ర తాబేలు (ఇండియన్ స్టార్ టార్టయిస్) లభ్యమైంది. ఇది బంగారు, బ్రౌన్ వర్ణంలో ఉంది. సమశీతోష్ణ వాతావరణం ఉండే మన అడవులతోపాటు పాకిస్థాన్, శ్రీలంక అడవుల్లో వీటి సంతతి ఉంటుందని అధికారులు తెలిపారు. గడ్డి, పూలు, చెట్ల అకులు తింటూ ఒంటరిగా జీవించే అలవాటు కలిగి ఉంటుందని పేర్కొన్నారు. సుమారు 60-80 ఏళ్లు జీవించి ఉంటుందన్నారు. మగ తాబేలుకంటే ఆడ తాబేలు పెద్ద పరిమాణంలో ఉంటుందన్నారు. అటవీ చట్టం ప్రకారం దీన్ని వేటాడటం, ఇళ్ల లో పెంచుకునేందుకు తీసుకెళ్లటం నేరమన్నారు. ఈ తాబేలు అంతరించి పోతున్న వన్యప్రాణుల జాబితాలో ఉందని వివరించారు. ఆరోగ్య పరిస్థితిని పరిశీలించిన తర్వాత దానిని అటవీ ప్రాంతంలో వదిలిపెట్టారు.

